# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ | సంపుటి:13 | సంచిక:241 | ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన "అనంత" జిల్లా ఎస్పీ

లోపలి పేజీలో




# వర్మ .. ఏమిటీ మీకర్మ..



-నీ త్యాగం మరువనది...
-నీ విధేయతకు సలామ్
-కూటమి కోసం కుర్చీ వదులు కున్నావ్..
-కానీ నిన్ను నమ్ముకున్న అభిమాన కుటుంబం ఆవేదన లో ఉందే..
-చంద్రబాబు కోసం మనస్సు చిన్నబుచ్చుకున్నా..
-చిన బాబు ఉపముఖ్యమంత్రి కావాలంటున్నావ్
-నీకేమి కావాలో అడగాలని లేదా...?

-మీరడిగితే ఇవ్వరా...అడగ కుండానే ఆదరిస్తారని ఆశ ఉందా..
-మీ అభిమానం చల్లగుండ...చంద్రబాబు అండ మీకుండా...
-పీఠాపురం పీఠాన్ని వదులు కున్నావ్...
-అయినా మీపై ప్రేమ అక్కడ చావలేదు..
-అందరి ఎమ్మెల్యే మీరేనని అంటుంటే...
-అక్కడేదో కొన్ని అనుమానాలు వస్తుంటే..
-ఇకనైనా మీకు ఓ కుర్చీ దొరుకుతుందా...
-మీ ఓపికకు ఓదార్పు దొరుకుతుందా..
-వర్మకు పదవి వరిస్తుందా...
ఊరిస్తుందా..


(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

ఎస్.వీ.ఎస్.ఎన్. వర్మ ఈ పేరు చెబితినే పిఠాపురం నియోజకవర్గ ప్రజల్లో ఒక నూతనోత్సాహం వస్తుంది. రాజకీయ నాయకులంటే ఇటీవల కాలంలో ఎలా ఉంటున్నారో అందరికి తెలిసిందే.రాజ జీయాలంటేనే ప్రజాసేవ అనేది కొన్ని దశాబ్దాల క్రితం అన్నమాట. నేడు రాజకీయం అంటెనే రాజసం కోసం అరటపడుతూ పదవుల పందేరం లో పోటీ పడి తమ పలుకుబడితో ఏలుబడి సాగించాలనే రోజులు ఇవి.అందుకోసం రాత్రికి రాత్రే రాజకీయ జెండాలు నేతల భుజాలపై మారుతూ ఉంటాయి.ఇది ఇప్పటి ప్రజాసేవ.కానీ సిద్ధాంతి కరణ, అంతః కరణ శుద్ధితో పార్టీ మనోభావాలు గౌరవించి అధినేత ఆజ్ఞానుసారం నడవడం అనేది అంతగా నేటి నేతలకు మింగున పడనిది.

మిగతా 2లో

# గోదావరి–బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు

-సీమలో ఎన్టీఆర్ ప్రాజెక్టులు ప్రారంభిస్తే నేను ముందుకు తీసుకెళ్తా
-గత ప్రభుత్వంలో సాగునీటి రంగం నిర్వీర్యం.. త్వరలోనే శ్రీనివాసపురం కెనాల్‌కు టెండర్లు
-పెన్షన్ల పెంపుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాం
-2047 పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం
-చెప్పిన దాని కంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను
-రాష్ట్రానికి 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
-వైసీపీ ప్రభుత్వం వదిలిపెట్టిన రూ.22,252 కోట్ల బకాయిలు చెల్లించాం
-గత పాలకులు రాష్ట్రాన్ని దోచుకుని తిన్నారు





-రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
-వివిధ వర్గాల ప్రజలు, ఐటీ ఉద్యోగులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

2




# రూ. 12 లక్షల వరకు పన్ను సున్నా



-పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
-పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్.. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు
-2025-26 వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు అని ప్రకటన

ధరలు పెరిగేవి..
-ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
-సిగరెట్లు

ధరలు తగ్గేవి:
-క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
-ప్రాణాలను రక్షించే మందులు
-ఫ్రోజెన్ చేపలు
-ఎలక్ట్రిక్ వాహనాలు
-చేపల పేస్ట్
-తోలు వస్తువులు
-క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
-12 కీలకమైన ఖనిజాలు
ఓపెన్ సెల్
-భారతదేశంలో తయారైన దుస్తులు
-మొబైల్ ఫోన్లు
-వైద్య పరికరాలు
-ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు

న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించారు. ఆమె ఫిబ్రవరి 1, 2025, శనివారం ఉదయం 11 గంటలకు పార్లమెం టును ఉద్దేశించి ప్రసంగించారు. ఇది మోడీ 3.0 పాలనలో మొదటి పూర్తి స్థాయి బడ్జెట్ అవుతుంది. బడ్జెట్ రోజుకు కొన్ని రోజుల ముందు, ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టం తెస్తుందని ప్రకటించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లును వచ్చే వారంలో పార్లమెంటుకు సమర్పించనున్నట్లు ఆమె ప్రకటనలో తెలిపారు. బడ్జెట్ లో కొత్త పన్ను విధానం ప్రకారం, వార్షిక ఆదాయం రూ. 12 లక్షల వరకు ఉన్నవారు ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. దీని కారణంగా, సాలీనా రూ.25 లక్షల ఆదాయం ఉన్నవారికి రూ.1 లక్ష ప్రయోజనం చేకూరుతుంది. దీంతో పాటు, టీడీఎస్, టీసీఎస్ లను రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే TDS ప్రక్రియ సరళం చేసేందుకు కూడా చర్యలు తీసుకున్నారు. అలాగే టీడీఎస్ నేర రహితం చేయబడుతుంది. టీడీఎస్ పరిమితి రూ.2.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉంటుంది.

రూ.12 లక్షల సాలీనా ఆదాయం వరకూ ఎలాంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు..

స్టాండర్డ్ డిడక్షన్‌తో కలిపితే రూ.12.75 లక్షల వరకు సున్నా పన్ను

కొత్త టాక్స్ శ్లాబులు ఇవే:రూ. 0-4 లక్షల నిల్
రూ. 4 లక్షలు-రూ. 8 లక్షలు: 5%
రూ. 8 లక్షలు-రూ. 12 లక్షలు: 10%
రూ. 12 లక్షలు-16 లక్షలు: 15%
రూ. 16 లక్షలు-20 లక్షలు: 20%
రూ. 20 లక్షలు-24 లక్షలు: 25%
రూ. 24 లక్షల పైన: 30%

పాత పన్ను శ్లాబులో మార్పు లేదు:
పాత పన్ను శ్లాబ్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. పాత ప న్ను శ్లాబ్‌లో గతంలో లాగా రూ.5 లక్షల వార్షిక ఆదా యంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవ సరం లేదు. 50 వేల స్టాండర్డ్ డిడక్షన్ కూడా ఉంది.

మిగతా 2లో

ఏపీకి సంబంధించిన కేటాయింపుల్లో కొన్ని ...
-పోలవరం ప్రాజెక్ట్‌కు రూ. 5,936 కోట్లు
-పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ. 12,157 కోట్లు
-విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు - రూ. 3,295 కోట్లు
-విశాఖపట్నం పోర్టుకు - రూ. 730 కోట్లు
-రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం కోసం - రూ. 162 కోట్లు
-జీరో బడ్జెట్ నేచుల్ ఫార్మింగ్‌కు - రూ. 186 కోట్లు
-రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు

కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్ ఉంది



న్యూఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

## ఇది ప్రగతిశీల, ప్రజా బడ్జెట్

కేంద్ర బడ్జెట్ పై సీఎం చంద్రబాబు

2

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్రం బడ్జెట్

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రజాభూమి

## తెలంగాణకు ఇచ్చింది గుండుసున్నా : మహేశ్ కుమార్ గౌడ్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని, రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించింది శూన్యమన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలా సీతారామన్ తెలంగాణపై అభిమానం చూపించలేకపోయారని విమర్శించారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం భారీగా కేటాయింపులు చేశారని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రమంత్రులను, ప్రధానమంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. తెలంగాణకు అవసరమైన అంశాల్లో కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# వర్మ ...ఏమిటీ మీకర్మ..

మొదటిపేజీ తరువాయి

అందుకే రాజకీయ పార్టీల కండువాలు ఎవరి భుజస్కంధాలపై ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు మారిపోతాయో తెలియని వైచిత్రీ. కానీ ఒక పార్టీ లో ఉన్నామంటే ఆ పార్టీ నిర్ణయం ఏదయినా సరే ఆ నిర్ణయానికి తలొగ్గి ముందుకు సాగే నేతలు కూడా ఉండటంతో ఇంకా కొన్ని పార్టీలు తమ ప్రాబల్యం తగ్గకుండా ప్రజాదరణ పొందుతున్నాయి.ఇలాంటి నేతల లిస్టులో పీఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ముందు వరుసలో ఉన్నాడని చెప్పక తప్పదు.ఆయన తెలుగుదేశం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. ఆయనకు 2014లో టీడీపీ టికెట్ రాక స్వతంత్ర అభ్యర్థిగా (టీడీపీ రెబల్‌గా) పోటీ చేసి తన సమీప అభ్యర్థి వైసీపీ అభ్యర్థి పెండెం దొరబాబుపై 47080 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో తిరిగి 22 మే 2014న టీడీపీలో చేరాడు. ఎస్.వీ.ఎస్.ఎన్. వర్మ 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పోటీ చేసి తన సమీప అభ్యర్థి వైసీపీ అభ్యర్థి పెండెం దొరబాబు చేతిలో 14992 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆయన 2021లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితుడయ్యాడు.

అయితే మొదటి నుండి కూడా నియో జ కవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అక్కడి ప్రజల కష్ట సుఖాలను పట్టించుకోవడంతోనే 2014 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విజయం వరించింది. అయితే ఆ విజయం వచ్చిందని పొంగిపోకుండా తిరిగింది తన మాతృ స్థానానికే జై కొట్టి అధినేత ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ వస్తున్న నేపథ్యంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు కొంత వర్మను నిరాశపరిచాయని చెప్పాల్సిందే.కారణం కూటమితో అధికారం వస్తుందని ఖచ్చితమైన అంచనాలు ఉన్న నేపథ్యంలో కూటమిలో భాగమైన జనసేనానికి ఆ సీటు కేటాయించడంతో అంతర్లీనంగా వేదన ఉన్నా అధినేత చంద్రబాబు మాటకు కట్టుబడి పవన్ కళ్యాణ్ గెలుపులో కీలకంగా వ్యవహరించి పార్టీ నియమాలకు కట్టుబడి ఉండి పోయాడు. అయితే కూటమి అధికారంలోకి వస్తే హోమ్ మంత్రి వర్మ నే అని ఆనాడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నా... నేడు ఏ పదవి ఇవ్వక పోయినా ఎక్కడ కూడా పెదవి విరుపు చేయకుండా పార్టీ కోసం కష్ట పడుతూ ఉన్నాడు.

ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పై ప్రత్యేక కార్యాచరణ మొదలు పెట్టిన కూటమి నేతల మధ్య భేదాభిప్రాయాలు వస్తున్న టీడీపీ క్యాడర్ ఏమాత్రం చేజారాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాడు.ఇక నిన్నటి వరకు తెరమీదకు వచ్చిన లోకేష్ ఉపముఖ్య మంత్రి పదవిపై కూడా వర్మ తన వాణిని బలంగా వినిపించడం తో పీఠాపురం నుండీ కూడా ఈ అంశం తెరమీదికి రావడంతో అధిష్టానం ఆ విషయం పై కొంత కట్టడి చేసింది.

ఇన్ని రకాలుగా టీడీపీ పార్టీ కోసం కష్ట పడుతున్న వర్మ ను పీఠాపురం ఎమ్మెల్యే అని అక్కడ అంటున్న సామాజిక రాజకీయ కోణం లో వర్మకు కర్మ ఇంకా వీడలేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. త్యాగం విధేయత అధినేత యువనేత కోసం త్యాగం చేసిన క్యాడర్ లో నిస్తేజం పోలేదన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి. చంద్రబాబు మాట కోసం మనస్సు చిన్న బుచ్చు కున్న ఎక్కడ బైట పడనీయకుండా ఉన్నారంటే వర్మకు ఏమి ఇవ్వాలో వారికి తెలుసా ..లేక వర్మకు ఏమి కావాలో అది అధిష్టానం ఆలోచన చేస్తుందా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న.చూడాలి మరి వర్మకు ఏ వరం దక్కుతుందో నని.

# రూ. 12 లక్షల వరకు పన్ను సున్నా

మొదటిపేజీ తరువాయి

రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదని బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే స్టాండర్డ్ డిడక్షన్ రూ.75000గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రూ. 12,75,000పై ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అంటే వార్షిక ఆదాయం రూ.12 లక్షల 75 వేలు ఉన్న వారు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

### 2025-26 వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్డీయే కూటమి సభ్యుల హర్షధ్వనాల మధ్య పార్లమెంటులో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.50,65,345 కోట్లతో రికార్డు స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈసారి రక్షణ రంగానికి రూ.4.91 లక్షల కోట్లతో అత్యధిక కేటాయింపులు చేశారు. మారుతున్న ప్రపంచ సమీకరణాలు, సరిహద్దు దేశాలతో వ్యూహాత్మక వైఖరి అవలంబించడం, సరికొత్త ఆయుధాల అభివృద్ధి, సైన్యాన్ని పటిష్టం చేయడం వంటి కారణాల రీత్యా రక్షణ రంగానికి భారీగా కేటాయింపులు చేశారు.

కేటాయింపుల వివరాలు..

రక్షణ రంగం- రూ.4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి- రూ.2,66,817 కోట్లు
హోంశాఖ- రూ.2,33,211 కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలు- రూ.1,71,437 కోట్లు
విద్యా రంగం- రూ.1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం- రూ.98,311 కోట్లు
పట్టణాభివృద్ధి- రూ.96,777 కోట్లు
ఐటీ, టెలికాం రంగం- రూ.95,298 కోట్లు
ఇంధన రంగం- రూ.81,174 కోట్లు
పారిశ్రామిక, వాణిజ్య రంగాలు- రూ.65,553 కోట్లు
సామాజిక సంక్షేమ రంగం- రూ.60,052 కోట్లు
శాస్త్ర సాంకేతిక రంగం- రూ.55,679 కోట్లు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం రోజున కేంద్ర బడ్జెట్ 2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దాదాపు 1.15 గంటల పాటు బడ్జెట్ ప్రసంగం చదివి వినిపించారు. నిర్మలా సీతారామన్ తన ప్రసంగం ప్రారంభంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న తెలుగు కవి గురజాడ అప్పారావు సూక్తిని ప్రస్తావించారు. ఇందుకు అర్థాన్ని కూడా ఇంగ్లీష్‌లో వివరించారు. ''మన ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత 10 సంవత్సరాలుగా మన అభివృద్ధి ట్రాక్ రికార్డ్, నిర్మాణాత్మక సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. ఈ కాలంలో భారతదేశ సామర్థ్యంపై విశ్వాసం పెరిగింది. రాబోయే 5 సంవత్సరాలను అన్ని ప్రాంతాల సమతుల్య వృద్ధిని ఉత్తేజపరిచ సబ్ కా వికాస్‌ను సాకారం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశంగా మేము భావిస్తున్నాము'' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

ఈ బడ్జెట్‌లో వేతన జీవులకు భారీ ఊరట కల్పించారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు.. స్టాండర్డ్ డిడక్షన్‌తో రూ.12.75 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం కలిగినవారు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ భారీ ఆశలు పెట్టుకున్న సంగతి తెలిసిందే. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉండటంతో.. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగానే నిధులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి.

# గోదావరి-బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు

ప్రజాభూమిప్రతినిధి,రాయచోటి:-

'కేంద్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. రాయలసీమలో వాణిజ్య పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తాము. 2019లో అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020 నాటికే హంద్రినీవా నీరు ఈ ప్రాంతానికి అందించేవాణ్ణి. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపైసా ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేసింది. తంబళ్లపల్లి నుంచి శ్రీనవాసపురానికి ఒక కెనాల్ వస్తుంది. వీలైనంత తొందరలో టెండర్లు పిలిచి ప్రాజెక్టు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రం సర్వనాశనమైందని, నాటి పాలకులు రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుని తిన్నారని, రూ. 10 లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిపోయారని అన్నారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ... కేవలం 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, రూ.22,252 కోట్ల గత ప్రభుత్వ బకాయిలు చెల్లించామని ముఖ్యమంత్రి చెప్పారు. 'నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్ లో గ్రామాల్లో , చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.' అని ముఖ్యమంత్రి అన్నారు.నాడు ఐటీ... నేడు ఏఐకి ప్రాధాన్యం ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం'వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోంది. పోలవరానికి రూ 12 వేల కోట్లు మంజూరు చేశారు. అమరావతి, విశాఖ, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులకు నిధులు కేటాయించారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

ఒకప్పుడు హైదరాబాద్ అభివృద్ధి చేశాను. ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నాను. నన్ను నమ్మి 35 వేల ఎకరాలను రైతులు ఒక్క పైసా తీసుకోకుండా ఇచ్చారు. నేను గాల్లో మాటలు చెప్పడం లేదు. చేసిన పనుల ఫలితాలు మీరు చూశారు. అమరావతి దేవతల రాజధాని. దేవేంద్రుడు పాలించిన రాజధాని పేరు అమరావతి. రాజధానికి నేను శ్రీకారం చుడితే మూడు ముక్కలాట ఆడారు.' స్మశానం అని దిగజారి మాట్లాడారు. అని ముఖ్యమంత్రి చెప్పారుపెన్షన్లతో పేదల జీవితాల్లో వెలుగులు నింపాంగడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో దగా జరిగింది. అడవిపందుల్లా దోచుకున్నారు. తిన్నంత తిని నాశనం చేశారు. రూ. 10 లక్షల కోట్లు అప్పుచేసి పోయారు. ఎన్ని కష్టాలున్నా, ఎన్ని ఇబ్బందులున్నా కాపాడతానని నాపై ప్రజలు నమ్మకం పెట్టుకుని గెలిపించారు. పెన్షన్లతో పేదలకు భద్రత వచ్చింది. వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. ప్రతి నెలా 64 లక్షలమందికి పెన్షన్ అందిస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి రూ. 32,520 కోట్లు వ్యయం చేస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్రమూ ఇంత ఖర్చు చేయడం లేదు. తెలంగాణ రూ. 8 వేల కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ. 5,400 కోట్లు, కర్ణాటక రూ. 4,700 కోట్లు, తమిళనాడు రూ. 3,780 కోట్లు, గుజరాత్ రూ. 1,384 కోట్లు పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు .... ఇలా 28 రకాల వ్యక్తులకు పెన్షన్ అందిస్తున్నాము. లోకేష్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్ 'యువగళం పాదయాత్ర సమయంలో లోకేష్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. అన్న క్యాంటీన్లు పునరుద్ధరించాం. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం . కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాము. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు. చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. వీటి వల్ల 4 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు దక్కుతాయి. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగాలు ఇస్తాము.' అని సీఎం చెప్పారు. సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణంఒక వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లా. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారని సీఎం చంద్రబాబు అన్నారు.



# అక్రమ సంబంధం ఉందని అనుమానంతో హత్య

ప్రజా భూమి పలాస:

పలాస మండలం కోసంగి పురం సమీప పంట పొలాల్లో జనవరి 26వ తేదీన కాశీబుగ్గ రెల్లి వీధి చెందిన కమిటీ శ్రీను 26 అనుమా నా స్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసింది యూఎస్ జాన్ మృతుడు శ్రీను పలాస జీడి పరిశ్రమంలో కూలీలుగా పనిచేస్తూ పరిశ్రమ సమీపంలో నివాసం ఉంటున్నారు జాన్ భార్యతో శ్రీనుకు అక్రమ సంబంధం ఉందని అనుమానంతో మద్యం మత్తులో జాన్ ఇనుపరాడుతో శ్రీను పై దాడి చేసి హత్య చేసినట్లు డిఎస్పి తెలిపారు ఈ మేరకు విలేకరుల సమక్షంలో డిఎస్పి సీఐ ఈ కేసును సేదించి వివరించారు

# ఇది ప్రగతిశీల, ప్రజా బడ్జెట్

## కేంద్ర బడ్జెట్ పై సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ప్రజలకు ఉపయోగకరమైన, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ విజన్ ను ప్రతిబింబించేలా ఈ బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా సంక్షేమం, పేదలు, యువత, రైతులకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని, అంతేకాకుండా వచ్చే ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు చేసినట్టు అర్థమవుతోందని చంద్రబాబు వివరించారు. "దేశ సంక్షేమం దిశగా ఈ బడ్జెట్ ద్వారా కీలక ముందడుగు వేశారు. ఈ బడ్జెట్ మన దేశానికి సుసంపన్నమైన భవిష్యత్ ను అందించేలా సమగ్రమైన, కచ్చితమైన బ్లూప్రింట్‌గా నిలుస్తుంది. దాంతోపాటే... ఈ బడ్జెట్ ద్వారా మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనదగ్గ మధ్య తరగతి ప్రజలకు పన్ను ఊరట కల్పించారు. ఈ బడ్జెట్‌ను నేను స్వాగతిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్రం బడ్జెట్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్రం బడ్జెట్ ఉంది అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. దేశ సమ్మిళిత అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన దేశాల చెంతన నిలిపేందుకు వికసిత్ భారత్ విజన్‌ను ప్రకటించారు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.'2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉంది. రాజకీయ అవసరాల కంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించింది'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో



ఉంచుకున్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడం వల్ల సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది. అదే విధంగా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆ వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.'రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది. ఈ తరహా సంస్కరణలు ఖచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయి'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'పీఎం ధన్ ధాన్య యోజన మూలంగా వెనకబడ్డ జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, ఋణ సౌకర్యాలు కల్పన తప్పనిసరిగా రైతులకు ప్రోత్సాహం లభిస్తుంది. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశం'అని డిప్యూటీ సీఎ పవన్ కల్యాణ్ కొనియాడారు. ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగింది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

'ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించింది. పోలవరం ప్రాజెక్ట్ కి రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామం'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుంది. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షణ ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టం చేశారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుంది. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుంది. 2019-24 మధ్య రాష్ట్రం పాలనపరమైన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని అనుభవించింది. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధాని మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి డిప్యూటీ సీఎంప వన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

అక్టోబర్,



# కేంద్రవార్షిక బడ్జెట్ 2025-26 లో..బీహార్ కు ఇచ్చిన ప్రాధాన్యత ఎపి కి ఇవ్వలేదు!!

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కూటమి ప్రభుత్వంలో బీహార్ పార్టీలు వలె కీలక భాగస్వామ్యంగా ఎపి పార్టీలు వున్నప్పటి కీ 2025-26 వార్షిక బడ్జెట్ లో బీహార్ కు దక్కిన ప్రాధాన్యత ఆంధ్రప్రదేశ్ కి లేకపోవడం కొత్త ప్రాజెక్టులు లభించక పోవడం దురదృష్టకరం గా వుందని పౌరసంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. జి ఎస్ టి భారాలు తగ్గించలేదు.. బడ్జెట్ భారం సాధారణ మధ్యతరగతి పైనే వుంది పెరిగిన ధరలతో ఆదాయపు పన్ను విషయంలో 12 లక్షల లోపు వారికి మినహాయింపు చూపినా మధ్య తరగతి వారందరికీ కలిసి వచ్చే అవకాశం కాదన్నారు. సిమెంట్ ఐరన్ పెట్రోల్ డీజిల్ వంటనూనె వంటగ్యాస్ రైతు వ్యవసాయ పరికరాల వంటి వాటిపై జి ఎస్ టి భారాలు తగ్గించే సంస్కరణలు కరువవ్వడం వలన సామాన్యులకు మధ్యతరగతికి నిత్య భారాలు తగ్గే అవకాశం కల్పించలేదన్నారు. కాకినాడ జిల్లా ప్రాజెక్టులూ గట్టెక్కలేదు.కాకినాడ పిఠాపురం రైల్వే మెయిన్ లైన్ విమానాశ్రయం స్మార్ట్ సిటీ స్కీం పొడిగింపు భరోసా లేకపోవడం వలన జిల్లా ప్రజలనూ నిరుత్సాహపర్చింది.

# నేడు ఎంఎస్ నారాయణ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




1971 వ సంవత్సరంలో నెహ్రూ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 2000సంవత్సరంలో స్థాపించబడిన ఎంఎస్ నారాయణ జూనియర్ కళాశాల ప్రారంభమై నేటికి 25సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్నామని డైరెక్టర్ ముతుకుమిల్లి శ్రీ విజయ్ తెలిపారు. నెహ్రూ ఎయిడెడ్ విద్యాసంస్థలు మరియు ఎంఎస్ఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అలాగే 2000 సంవత్సరంలో ఎం ఎస్ నారాయణ జూనియర్ కాలేజీని వ్యవస్థాపకులు మతుకుమిల్లి ఆదినారాయణ స్థాపించారని తెలిపారు.ఎం ఎస్ నారాయణ జూనియర్ కాలేజ్ నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఆదివారం ఫిబ్రవరి 2వ తారీఖు మధ్యాహ్నం మూడు గంటల నుండి స్థానిక వివేకానంద పార్క్ ఆవరణలో గల గోదావరి (రాగిరెడ్డి) కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందని సంస్థ కరస్పాండెంట్ లక్ష్మీతులసి తెలియజేశారు. ఈ రజితోత్సవ వేడుకల సందర్భంగా కాకినాడలో ఉన్నటువంటి 11 నుండి 20 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ తెలియజేశారు.ఈ పోటీలలో కాకినాడ నుండి ఏ పాఠశాల లేదా కళాశాల నుండైనా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొనే విద్యార్థులను మూడు విభాగాలుగా విడదీస్తామని మరియు పోటీలలో పాల్గొనే తల్లిదండ్రులను జంటగా లేదా ఒంటరిగా కేటగిరీస్ విభజించి పోటీలు నిర్వహిస్తామని, ఇప్పటికే వందమందికి పైగా విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జేఎన్టీయూ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ హాజరవుతారని అలాగే నగరంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల మరియు కళాశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులు హాజరు అవుతారని డైరెక్టర్ శ్రీవిజయ్ తెలియజేశారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# ఢిల్లీ బీహార్ రాష్ట్రాల ఎన్నికల బడ్జెట్

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రేపు జరిగే ఢిల్లీ త్వరలో జరిగే బీహార్ రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని సిపిఐ నేత తాటిపాక మధు విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆసక్తికర మైన వ్యాఖ్యలు చేశారు.ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారని కనీసం ఉపాధి హామీ చట్టానికి నిధులు సరిగ్గా కేటాయించలేదన్నారు ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని మధు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కు మొండి చెయ్యి చూపించారని రాజధానికి నిధులు కానీ ప్రత్యేక హోదా ఊసే లేదు వస్తు సేవల పన్ను పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించలేదు దీంతో సామాన్యుడికి పెను భారంగా మారుతుంది మరొకసారి ఈ బడ్జెట్లో కార్పొరేట్ పారిశ్రామికతలకు ఫుల్ మీల్స్ పెట్టారు

# రమణయ్యపేట లో ఘనంగా భారతీయ కోస్ట్ గార్డ్ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక రమణయ్యపేట లో కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన ఘనంగా భారతీయ కోస్ట్ గార్డ్ దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా మన దేశ నావికాదళ ఆఫీసర్ కర్రిరాజు ని ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"సముద్ర భద్రతను చూసే సంస్థలను గౌరవించటానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 న ఇండియన్ కోస్ట్ గార్డ్ డేని జరుపుకుంటారని. ఈ సంవత్సరం, భారతదేశం 47 వ కోస్ట్ గార్డ్ దినోత్సవాన్ని జరుపుతున్నారని అన్నారు.నావికాదళ ఆఫీసర్ కర్రిరాజు మాట్లాడుతూ"కోస్ట్ గార్డ్ యొక్క ప్రాథమిక బాధ్యతలలో ఆఫ్‌షోర్ భద్రత, సముద్ర భద్రత మరియు తీరప్రాంత భద్రత ఉన్నాయనిఅలాగే భారతదేశం యొక్క ప్రత్యేక ఆర్థిక మండలి రక్షణ కూడా ఉన్నాయని తెలిపారు.భారతదేశం యొక్క దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఆటంకం కలిగించే సముద్రం ద్వారా జరిగే వస్తువుల అక్రమ రవాణాను నిరోధించడానికి భారతీయ కోస్ట్ గార్డ్ ఫిబ్రవరి 1, 1977న స్థాపించబడిందని తెలిపారు.ఆగష్టు 18, 1978 న, ఫిబ్రవరి 1న జరుపుకోవడానికి పార్లమెంట్ అధికారికంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ ) దినోత్సవాన్ని స్థాపించిందని. ఆనాటి నుండి, ఇండియన్ కోస్ట్ గార్డ్ వేలాది మంది ప్రాణాలను కాపాడిందని మరియు దుర్మార్గులను పట్టుకుందని అన్నారు ఈ కార్యక్రమం లో అడబాల రత్న ప్రసాద్, రెడ్నం రాజా, ప్రసాద్ నాయుడు, నమశ్శివాయ, డా శ్రీవల్లి, డా ఏరూష, డా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిక్రతువుల శ్రీకరం మాఘమాసం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



శ్రీవారి సేవా సమాజం ఆధ్వర్యాన కాకినాడ సూర్యారావుపేట దూసర్లపూడివీధిలోనిస్వయంభూ భోగి గణపతి పీఠంలో శ్రీవారి 70 వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శనివారం ఉదయం విష్ణు సహస్ర నామ పారాయణతో రాజ్యలక్ష్మీసమేతభావన్నారాయణ స్వామిని ఆరాధించారు. మాఘ మాసంలో నారాయణు ని పూజ వలన అంతర్గతశాంతి ఆధ్యాత్మిక సాఫల్యత కోటి క్రతువుల శ్రేయస్సు కలుగుతుందని పీఠం తెలియ జేసింది. రథసప్తమి భీష్మఏకాదశి మహా శివరాత్రి మాఘమాస పర్వదినాలు కాగా భావ సంయుక్తంగా భక్తుల సత్సంకల్పాలు నెరవేర్చే పంచ భావనారాయణ క్షేత్రాల్లో మహావిష్ణువుని దర్శించడం మాఘఫల వైశిష్ట్యంగా పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. మాఘమాస వ్రతం నిర్వహించిన ముత్తయిదువులకు తాంబూలాలు ప్రధానం చేసారు.

# పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

## - పెన్షన్లు అందించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి, విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట పర్యవేక్షణతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను సజావుగా చేపట్టం జరిగిందని జిల్లా కలెక్టర్ డి. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. కంచికచర్ల మండలంలోని పరిటాల, ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో పర్యటించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. శనివారం ఉదయం 6 గంటలకు పంపిణీని ప్రారంభించి, మొదటిరోజే జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీని పూర్తిచేసేందుకు కృషిచేయడం జరిగిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం



జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పెన్షన్ల పంపిణీని పరిశీలించిన అనంతరం పరిటాలలో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని (ఎస్ డబ్ల్యూపీసీ) కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేసేలా, సామర్థ్యం మేరకు వర్మీ కంపోస్టును తయారుచేసేలా సిబ్బం దికి ఆదేశాలిచ్చారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును, డ్రెయిన్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- జిల్లా పరిధిలో 20 ఎంసీసీ బృందాల ఏర్పాటు
- ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమావేశం

ప్రజాభూమి, విజయవాడ

ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఎమ్మెల్సీ ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. ఈ నెల 3న నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 10 వరకు అభ్యర్థులు నామినేషన్లు వేయొచ్చన్నారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, ఫిబ్రవరి 13 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వివరించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు



ఉంటుందని, మార్చి 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందన్నారు. అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని, ఈ నియమావళిని రాజకీయ పార్టీలు తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. ఈసీఐ– ఎంసీసీ నియమ నిబంధనలను క్షుణ్నంగా చదివి వివరించారు. ప్రత్యేకంగా 20 ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన జరుగుతోందని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా పటిష్ట పర్యవేక్షణ ఉంటుందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎన్‌టీఆర్ జిల్లాలో 45,540 మంది పురుషులు, 32,685 మంది మహిళలు, 13 మంది టీజీ ఓటర్లు మొత్తం 78,238 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఆన్‌లైన్లో వచ్చే ఫారం–18లను క్షుణ్నంగా పరిశీలించి, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 101 పోలింగ్ స్టేషన్లకు ఆమోదం లభించిందని, అదేవిధంగా ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో వెయ్యి ఓట్లు కంటే ఎక్కువగా ఉన్న సందర్భంలో 11 అగ్జలరీ పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు రూపొందించినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూం:**

ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే క్రమంలో కలెక్టరేట్‌లో 0866 – 2575822 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూం పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, బి.అనిల్ (టీడీపీ), బి.కిరణ్ (ఐఎన్‌సీ), పి.ఏసుదాస్ (ఐఎన్‌సీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్‌పీ), ఇ.సురేష్ కుమార్ (సీపీఎం), బి.శంకర్ (సీపీఐ), బి.రాజా (సీపీఐ), కె.పరమేశ్వరరావు (ఆప్)లతో పాటు కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి బడ్జెట్ లో పెద్దపీట: ఏపీ అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయం.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ప్రజాభూమి,పుట్టపర్తి :

మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి తీసుకొచ్చిన సామాన్య జనులకు ఉపయోగపడే బడ్జెట్ ఇది అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. సామాన్యుల సంక్షేమానికి అత్యుత్తమ బడ్జెట్ అన్నారు. ఈ ప్రభుత్వం లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించడం అభినందనీయం అన్నారు. ఇప్పుడు రూ. లక్ష ఆదాయం సంపాదించే వారికీకూడా ఆదాయపు పన్నులేదు. ఇప్పుడు పన్ను భారం అంతా తీసివేయడం వల్ల ఒక్కో మధ్యతరగతి కుటుంబానికి ఏడాదికి రూ.50 నుంచి రూ.1.5 లక్షల వరకూ ఆదాయాన్ని కేంద్రం ప్రభుత్వం తగ్గించినట్లే. ఆంధ్రప్రదేశ్ పోలవరానికి బ్యాలన్స్ 12 వేల కోట్లు తోపాటు 5936 కోట్లు అమరావతికి 15,000 కోట్లు విశాఖ స్టీల్ 296 ప్లాంట్ కు వేల కోట్లు బడ్జెట్ కేటాయించడం అభినందనీయం ఏపీలో వెనుకబడిన జిల్లాలకు 155 కోట్లు ప్రకటించడం అభినందనీయం. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతాంగానికి మూడు లక్షల నుంచి 5 లక్షల వరకు రుణపతి పరిమితి పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక





అభినందనలు తెలిపారు.ప్రధాని మోదీ ప్రభుత్వం మధ్యతరగతి వర్గాల్ని దృష్టిలో ఉంచుకొని మంచి బడ్జెట్ రూపొందించించారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమయింది .ప్రజల ఆదాయం మెరుగైంది. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు కేంద్రం ఇస్తూ.. ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కి,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ఈ సందర్భంగా ఏపి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాణాధర మందుల ధరలను తగ్గేలా నిర్ణయించడం ప్రభుత్వ మానవతా దృక్పధానికి నిదర్శనం. వ్యవసాయ రైతులకు రూ.3 లక్షల నుంచి ఐదు లక్షల వరకు ఎకరాకు రుణ పరిమితి పెంచడం హర్షనీయం. ప్రతి ఒక్క రంగానికి కేంద్రం పురోగమించడానికి అవసరమైన వనరులు సమకూర్చడం దగ్గర నుంచి పన్నుల భారం తగ్గించడం వరకూ ఎన్నో చర్యలు తీసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప వరం. అన్ని కేంద్ర పథకాల్లోనూ ఏపీకి మంచి వాటా ఉంటుంది. అమరావతికి గత బడ్జెట్‌లో చేసిన సాయంతో రూ. 40 వేల కోట్లు పనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చే నాలుగేళ్లలో హడ్కో ప్రపంచబ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్ఠంగా పొందుతోంది. విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లు నిర్మించే పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోంది. ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన నరేంద్ర మోడీ కి ,ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కి,ఏపి ప్రభుత్వం తరపున ,రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసు కుంటున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీని అమలు కోరుతూ భవన నిర్మాణ కార్మికుల ధర్నా

**సంక్షేమబోర్డు పథకాలు పునరుద్ధరించాలని డిమాండ్**

**ఏప్రియల్ 1 నుండి సంక్షేమబోర్డు పథకాల అమలును ప్రభుత్వం పరిశీలిస్తోంది - కలక్టర్ షాన్ మోహన్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యులు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని కలెక్టర్ షాన్ మోహన్ గారికి అందించగా ఏప్రిల్ ఒకటి నుండి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలును ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారని తెలియజేసారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేగల సత్యనారాయణ, కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు వీరబాబు మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు 2019 నుండి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించి భవన నిర్మాణ కార్మికులతో ఓట్లెయించుకున్న కూటమి నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి 8 నెలలు పూర్తిగావస్తున్నా కూటమి మేనిఫెస్టో హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించలేదని విమర్శించారు. ప్రభుత్వ




ఖజానా నుండి ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెల్లించాల్సిన అవసరం లేదని, 10 లక్షలు నిర్మాణ వ్యయం దాటిన భవనాల నుండి, ప్రాజెక్టుల నుండి ఒక శాతం లేబర్ సెస్ పేరుతో వసూలు చేసిన రెండు వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో మూలుగుతున్నాయని పేర్కొన్నారు. మరోపక్క నిత్యం ప్రమాదాలలో మరియు అనారోగ్యాలతో చనిపోతున్న భవన నిర్మాణ కార్మికుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, సంక్షేమ బోర్డులో మూలుగుతున్న నిధుల నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎనిమిది నెలల్లో ఒక్కరోజు కూడా సమయం లేకపోయిందా అని కూటమి నాయకులను ప్రశ్నించారు. తక్షణం సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి, కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లైముల పరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ సలహాదారు కరణం విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, ప్రకృతి ఈశ్వరరావు, పప్పుల వీరబాబు, ఎం.సత్తిబాబు, నక్కా రాజారావు, గరగ సుబ్రమణ్యం, బేవర బంగారయ్య, షేక్ వలీబాబా, జి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు- ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి రాజమహేంద్రవరం :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. ఆ బడ్జెట్ దేశ చరిత్రలో నిలిచిపోతుందని, రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు కురిపించిందన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందన్నారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెటన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు. ఏపీకి ప్రత్యేకంగా కేటాయింపులు చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు కేటాయించ్చిందని, మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్‌లో కేంద్రం పేర్కొందన్నారు. విశాఖపట్నం పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తోందని, మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించిందన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ తారునీరు అందించాలన్నది ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల అని తెలిపారు. 2028 వరకు జల్ జీవన్ మిషన్ పొడిగింపుతో ఏపీకి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జల్ జీవన్ నిధులు దుర్వినియోగం చేశారని విమర్శించారు. అలాగే విశాఖ ప్రాజెక్టులకు నిధులు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, ఆరోగ్య, వ్యవసాయ రంగాలకు ప్రోత్సాహం, ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు, జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు, విద్య, రవాణా, నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు, రాష్ట్ర రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్?కి రూ.100 కోట్లు పెంపు, లైవ్లీహుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు రెండో దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. గత ఏడు నెలల్లో కేంద్రం అమరావతికి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్?కి రూ.11,440 కోట్లు, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కి రూ.14 వేల కోట్లు, వెనుకబడిన జిల్లాలకు రూ.1,750 కోట్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్?కు రూ.1.8 లక్షల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.2800 కోట్లు, పారిశ్రామిక కారిడార్లకు రూ.4936 కోట్లు, బీపీసీఎల్ రిఫైనరీకి రూ.95 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

ప్రజాభూమి



## వివాహ వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పాములవారిగూడెం ఎన్డీఏ కూటమి నాయకులు గుజ్జు సోమరాజు - రత్తమ్మ పుత్రిక మాధురి వివాహానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కుటుంబసమేతంగా వేడుకలలో పాల్గొనీ వధువును ఆశీర్వదించారు. కార్యక్రమంలో బంధువులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ఫిర్యాదుల సేకరణ

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోని వేలేరుపాడు మండలంలో నిర్వాసితులుగా మారే ప్రజలు ఆర్ అండ్ ఆర్ సమస్యలపై, ఈ నెల 4వ తేదీ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఫిర్యాదులు చేసుకోవచ్చని తాసిల్దార్ డి వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల్లో నెలకొన్న అన్ని రకాల సమస్యలపై వినతులు స్వీకరించ పడతాయని, ఈ అవకాశాన్ని వేలేరుపాడు మండలంలోని ముంపు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు.

## జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన- కంభం జయరాజు

ప్రజా భూమి, కామవరపుకోట



నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని చింతలపూడి వైఎస్ఆర్సిపి కంభం విజయ రాజు అన్నారు. కొండగూడెంలో కామా జయరాజు కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు. ఈరోజు కామా జయరాజు జ్ఞాపకార్థ కూడికకు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ కంభం విజయరాజు, హాజరై కామా జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పినారు. విజయ రాజు కామా జయరాజ్ క్లాస్మేట్స్ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పరామర్శించిన వారిలో పాస్టర్ ప్రసాద్, పాస్టర్ దేవసుతుడు, తమ్ముడు దేవరాజు పాల్గొన్నారు.

## ఏవీ నగరం..రావికంపాడు రహదారిలో కొత్త వంతెన
### 2 కోట్లు విడుదల..యనమల దివ్య





ప్రజ భూమి తుని

ప్రజా సమస్యల పరిష్కారానికి అగ్రతాంబూలం ఇస్తున్న ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆర్థిక వనరుల సేకరణకు వేల పట్టి సంబందిత సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏడు నెలల కాలంలో 17 కోట్లు నిధులు మంజూరు చేయించిన యనమల దివ్య నిధుల వేటను పరుగులు పెట్టిస్తున్నారు. తాజాగా తొండంగి మండలంలోని ప్రధాన రహదారి ఏవీ నగరం రామికంపాడు రోడ్డులో కొమ్మనాపల్లి జంక్షన్ వద్ద వంతెన నిర్మాణానికి 2 కోట్లు రాబట్టారు అరబిందో సీఎస్ఆర్ కింద విడుదలయిన ఈ నిధులను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా వినియోగిస్తారని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.ప్రజాఅవసరాలను తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## అక్నూ లో బడ్జెట్ సెషన్ ప్రత్యక్ష ప్రసారం - విద్యార్థులకు విలువైన అవగాహన

ప్రజాభూమి, కాకినాడరూరల్






ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,ఎం ఎస్ ఎన్ క్యాంపస్, కాకినాడలోని ఆర్థిక శాస్త్ర విభాగం డా. విజయశ్రీ, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "బడ్జెట్ సెషన్ ప్రత్యక్ష ప్రసారం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 2025-26 బడ్జెట్లో కొత్త విధానాలు, నూతన ఆర్థిక మార్పులు, ప్రజలకు అందించనున్న ప్రయోజనాలను ప్రత్యక్షంగా వీక్షించి అవగాహన పొందారు. ముఖ్య అతిథిగా హాజరైన క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం కమల కుమారి మాట్లాడుతూ, ప్రస్తుత కేంద్ర బడ్జెట్ లోని ముఖ్యాంశాలు, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం, సామాన్య ప్రజలకు అందించే అవకాశాలపై స్పష్టమైన విశ్లేషణను విద్యార్థులు పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరు ఈ బడ్జెట్ సమావేశాలను తిలకించి పోటీపరీక్షలకు సిద్ధం కావాల్సిన మటీరియల్ ను తయారుచేసుకుంటూ , చుట్టూ ఉన్న సమాజానికి అవసరమైన సమాచారాన్ని చైతన్యం చేయాలి అని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆర్థిక శాస్త్ర విభాగం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా. ఎస్తేరు రాణి, డా అప్పారావు,డా. స్టీఫెన్, డా. నానిబాబు, డా. మధుకుమార్, డా శ్రీరామరాజు, డా. శ్రీదేవి,శ్రీమతి రాధామాధవి,శ్రీమతి హేమలత,డా. హరిబాబు,డా. గోపి పాల్గొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు,ఈ పార్లమెంట్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కేంద్ర బడ్జెట్ పై ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు తాము ఎలాంటి రంగాలలో అవకాశాలను అన్వేషించవచ్చో అర్థం చేసుకునేందుకు, దేశ ఆర్థిక పరిపాలనా విధానాలను అవగతం చేసుకోవడానికి సహాయపడిందని నిర్వాహకులు తెలిపారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ ను త్వరలో విద్యార్థులకు డిబేట్ సెషన్ ద్వారా విశదీకరించనున్నారు అని తెలియచేసారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ముహూర్తం ఖరారు చేయగా ఆలయ పురోహితులు వైష్ణవదాసు నాగేశ్వరరావు మంత్రోచ్చారణల మధ్య భక్తుల గోవింద నామ స్మరణలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి పసుపు వాయా పందిరి రాట తో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఫిబ్రవరి 6వ తేదీన వీరభద్రుని సంబరం, ఏడవ తేదీన శోభాయాత్ర, 8వ తేదీన స్వామివారి కళ్యాణం, 9వ తేదీన భారీ అన్నదానం, శ్రీ పుష్ప యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## తల్లితండ్రుల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలి.

### రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు వి.శంకర్ నాయక్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



తల్లితండ్రుల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. పోలవరం నియోజకవర్గంలో గత రెండు రోజులుగా పర్యటిస్తున్న శంకర్ నాయక్ శనివారం బూసరాజుపల్లి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించారు. ముందుగా పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. తరగతి గదులలో విద్యార్థినుల ప్రతిభా పాటవాలను పరిశీలించారు. విద్యార్థినులకు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను, అవసరమైన వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన శంకర్ నాయక్ మాట్లాడుతూ తన రెండు రోజుల పర్యటనలో ఆదివాసి గ్రామాల్లో ఆది వాసీలకు, పాఠశాలల్లో, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించామని చెప్పారు. వారి అభివృద్ధికి సంక్షేమానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించామని అన్నారు. గిరిజన బాలికలు తల్లితండ్రులకు దూరంగా వసతి గృహాల్లో ఉండి, చదువుకోవడానికి రావడమే వారి అభివృద్ధికి వేసిన ముందడుగుగా భావించా లన్నారు. సామాన్యులై ఉండి అబ్దుల్ కలాం, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముల స్ఫూర్తితో అసామాన్య ఫలితాలను సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివాసి మహిళ అయి ఉండి, మారుమూల గ్రామంలో జన్మించినప్పటికీ విద్యావంతురాలు కావడంతో రాష్ట్రపతి స్థాయికి చేరుకుందని తెలిపారు. బాలికలు స్వతంత్రంగా జీవించగలమనే ధైర్యం కలిగే అంతవరకు విద్యనభ్యసించాలని హితవు పలికారు. చిన్న చిన్న అవాంతరాలకు తలంచకుండా, ప్రలోభా లకు లొంగకుండా లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎంతోమంది ఆదివాసి శాస్త్ర, సాంకేతిక, క్రీడా రంగాల్లో దేశ ప్రతిష్టను ఇనుమడింప చేశారని గుర్తు చేశారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో 100% ఫలితాలను సాధించి, ఉన్నత విద్యలలో సీట్లు సాధించాలని అన్నారు. ఉన్నత విద్య ద్వారానే దేనినైనా సాధించగలమనే సత్యాన్ని గుర్తించి, అభివృద్ధి సాధించాలని చెప్పారు. ఉపాధ్యాయులు తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను తమ బిడ్డలుగా భావించి బోధన, వసతి, ఆహారం, క్రమశిక్షణ, తదితర విషయాలలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల విషయంలో ఏ తప్పు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు. విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. సి ఆర్ టి ల ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సిబ్బంది సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈయన వెంట ఐటీడీఏ ఏపీవో పి వి ఎస్ నాయుడు, ఏ ఎం ఓ శిరమయ్య, ఏ టి డబ్ల్యూ ఓ శ్రీవిద్య, లక్ష్మడు గూడెం సర్పంచ్ రామలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ వి.రాజరాజేశ్వరి, ఎస్ఎంసి చైర్మన్ ఎస్. జోగిరాజు, ఉన్నారు.

## రాష్ట్రపతి ప్రసంగంపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలు తగవు.

### బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాంచనమాల

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తగవని భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల అన్నారు. స్థానిక పత్రికలకు కాంచనమాల శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రెండు రోజుల క్రితం లోక్ సభ ఆవరణలో రాష్ట్రపతి ప్రసంగం అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఉద్దేశించి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగం చివరకు వచ్చేటప్పటికి ద్రౌపది ముర్ము అలిసిపోయి మాట్లాడలేకపోయారని సోనియాగాంధీ వ్యాఖ్యానించడం, అదే సమయంలో సోనియా గాంధీ పక్కనే ఉన్న రాహుల్ గాంధీ రాష్ట్రపతి ప్రసంగం వెరీ బోరింగ్, నో కామెంట్ అంటూ వ్యాఖ్యానించడం వారి స్థాయికి తగింది కాదని అన్నారు. దేశ అత్యున్నత హోదాను అగౌరవపరిచేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు. ఒక ఆదివాసి ఆడబిడ్డ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అగౌరవ పరచడాన్ని ఒక ఆదివాసీ మహిళగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆదివాసి సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంచనమాల డిమాండ్ చేశారు.

## భాష్యం సబ్ జోనల్ స్పోర్ట్స్ మీట్లో జగ్గంపేట భాష్యం విద్యార్థుల హవా

ప్రజా భూమి జగ్గంపేట




ఏలేశ్వరం భాష్యం పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన భాష్యం సబ్ జోనల్ స్పోర్ట్స్ మీట్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్యప్పారావు గారు, జగ్గంపేట ఎస్సై రామలింగేశ్వర రావు గారు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికలోత్సాహానికి తోడ్పడతాయన్నారు.. ఆటలు ఆడితే చదువులు సాగవని చాలామంది తల్లిదండ్రులు భయపడుతుంటారని కానీ ఆటలు విద్యార్థులకు మంచి వ్యాయామ సాధనాలన్నారు. ఈ పోటీల్లో భాష్యం విద్యా సంస్థలకు చెందిన జగ్గంపేట, ఏలేశ్వరం, సామర్లకోట, పిఠాపురం,తుని జట్లు పాల్గొన్నాయి. జగ్గంపేట భాష్యం విద్యార్థులు సీనియర్స్ వాలీబాల్ భాగంలో , జూనియర్స్ విభాగంలో షటిల్, క్యారమ్స్ ఆటల్లో మొదటి స్థానంలోనూ సీనియర్స్ కోకో, జూనియర్స్ భాగంలో కబడ్డీలో రెండవ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా అంతే ముఖ్యమని శారీరకంగా, దృఢంగా ఉండడానికి ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తాయి అన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ప్రిన్సిపాల్ అనిల్, సామర్లకోట ప్రిన్సిపాల్ సూర్య, పిఠాపురం ప్రిన్సిపాల్ వేణు, తుని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఐదు బ్రాంచ్ల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎ.ఐ.సి.సి.టి.యు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం 2025 ఫిబ్రవరి 24 నుండి 26 వరకు ఢిల్లీలో జరుగు ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఎ.ఐ.సి.సి.టి.యు) 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలంటూ మండల కేంద్రమైన యు.కొత్తపల్లిలో కార్మికులు మహాసభ కరపత్రాలు పంచుతూ ప్రచార ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఏ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర నాయకులు గొడుగు సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారం సాగిస్తున్న బి.జె.పి మోడీ ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్ ఎజెండాను అమలు చేస్తూ భారత రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై దాడిని తీవ్రతరం చేసిందని, ఈ దాడిలో భాగంగానే పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఆర్.ఎస్.ఎస్ అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. తక్షణం అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని, ఇతనిపై రాజ్యద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని రద్దుచేస్తూ ప్రజాస్వామ్యంపై అప్రకటిత ఎమర్జెన్సీని మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశప్రజల తక్షణ కర్తవ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ అనుకూల 4 లేబర్ కోడ్లు తెచ్చిందని తక్షణం లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల అమలకై తీవ్రంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులకు ఆరోగ్య భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతువ్వాలని, రైతాంగం హక్కుల్ని కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేసి, మోడీ గతంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘం (ఐప్వా) జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు మాట్లాడుతూ మహిళా రక్షణ చట్టాలు ఎన్ని వున్నా పని ప్రాంతాలలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, చట్టాలు అమలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. మహిళా రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భారంగా మారిన నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, 600/- కనీస వేతనం ఇవ్వాలని, ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలు కూడా వర్తింప చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, జాబ్ కార్డులు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2025 ఫిబ్రవరి 24 నుండి 26 వరకు ఢిల్లీలో జరిగే ఏ.ఐ.సి.సి.టి.యు జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని వారు ఊర చెరువు సెంటర్ నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు మీదుగా సతీష్ చంద్ర భవన్, యూనియన్ బ్యాంక్, పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ, కరపత్రాలు పంచుతూ ప్రచారం చేసిన ఈ ర్యాలీలో సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ సభ్యులు పి. లోవ కుమారి, బొందు రాజేష్, ఏ.ఐ.సి.సి.టి.యు నాయకులు తాతపూడి శ్రీను, సి.హెచ్ నవీన్, మహిళా సంఘం సభ్యులు రాఘవ, భవాని, గొడుగు వినోద్, జి.సురేష్, వై.సిద్దు, డి. పాల్ రాజ్, రాజు, ఉపాధి హామీ పథకం కార్మికులు గంగా లక్ష్మి, మార్త, దుర్గ, రాజమణి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మానసిక వికలాంగురాలు మృతి

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం ఎన్టీ రాజాపురం గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలు బి అనామిక( 29) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతేడాది డిసెంబర్ 24 వ తేదీన అనామిక తల్లి మరియు ఆమె భర్త పొలం పనికి వెళ్ళగా, నైటీలో ఉన్న ఆమె హారతి వెలిగించి క్రింద పెట్టి దణ్ణం పెట్టుకుంటుండగా నైటీ అంటుకొని మంటలు రావడంతో, గట్టిగా ఆమె కేకలు వేయగా పక్క ఇంటి మరో మహిళ చూసి చుట్టు పక్కల వారి సహాయంతో మంటలు ఆర్పడం జరిగింది. అయితే వాళ్ళ అమ్మాయిని ఏ హాస్పిటల్ కు తీసు కెళ్లకుండా ఇంటి దగ్గరే పసరులు పూస్తూ ఉండటంతో శరీరం లోపల కుళ్ళు పట్టి ఆమెకు వాంతులు అవ్వడం తో కాకినాడ జిజిహెచ్ కు తరలించగా ఆమె చికిత్స పొందుతూ శనివారం చనిపోయింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులు నిరసన ర్యాలీ

ప్రజాభూమి తుని



కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా తుని, పాయకరావుపేట భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కరోనా సమయం నుండి తాపీ మేస్త్రిలతో సహా భవన నిర్మాణ పనులు చేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో ఇసుక దొరక్క నిర్మాణాలు నిలిచిపోయి ఉపాధి కోల్పోయామన్నారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా భవన నిర్మాణ కార్మికుల బోర్డుకి నిధులు కేటాయించలేదని ఆరోపించారు . భవన నిర్మాణ కార్మికులకు ప్రధాన మంత్రి మోదీ గతంలో ప్రకటించిన రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కేంద్ర బడ్జెట్ లో తమకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

# నాటికి వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## పేదలకు యువత కి అన్నదాత నారి శక్తి కి చేయూత ఇచ్చే బాడ్జెట్

## బీజేపీ సీనియర్ నేత కొల్లా శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు అనుకూలంగా,భారత్ అభివృద్ధి దిశగా వుందని , గ్యాన్ ఆధారంగా 2047 నాటికి భారత్ ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలపాలని, పేదలు,యువత, అన్నదాత, నారీశక్తి కి చేయూతనిచ్చే విధంగా ఆశాజనకంగా వుందని బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్ అన్నారు.ప్రధాని మోదీ సారథ్యంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలో అన్ని రాష్ట్రాల సమన్వయంతో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని 12 లక్షల లోపు వ్యక్తిగత ఆదాయపన్ను నుండి మినహాహించినట్లు,దేశ ప్రగతికి అనుగుణంగా బడ్జెట్ వుందని శ్రీనివాస్ కొనియాడారు అన్నారు

# బడ్జెట్లో లేకున్నా సాధించే సత్తా కూటమిదే

## రాజ్యసభసభ్యులు సానా సతీష్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మధ్య తరగతి ప్రజానీకానికి ఊరటనిచ్చే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రశంసించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి పోలవరం నిర్మాణ వ్యయాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 30,436 కోట్ల వ్యయాన్ని, 411.15 మీటర్ల ఎత్తులో నీటి నిల్వకు అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ధన్ ధాన్య యోజన పథకం కింద 100 వరకు వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్న ఆలోచన మరో హరిత విప్లవాన్ని సృష్టించగలదని ఆకాంక్షించారు. వికసిత భారత్ సాధించే దిశలో కేంద్ర బడ్జెట్ ను రూపొందించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం బడ్జెట్ లో ప్రస్తావించని అనేక అంశాలను కూడా సాధించే సత్తా తమ కూటమి ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. వరుసగా 8వ సారి కేంద్ర ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభినందనలు తెలిపారు.

# ది జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణకు ఘన సన్మానం

## శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



ది జగ్గంపేట లారీ ఓనర్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మారిశెట్టి రాధాకృష్ణను జగ్గంపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, పుష్కర ప్రాజెక్టు చైర్మన్ అడబాల భాస్కరరావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు, టిడిపి నాయకులు ఏలేటి బాబి, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, బుర్రి సత్తిబాబు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఉరట కలిగించే....ప్రజారంజకమైన బడ్జెట్.

## బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్

ప్రజా భూమి కాకినాడ



2025 –26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెట్ గా ఉందని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చార్టెడ్ అకౌంటెంట్ అయిన చిలుకూరి రామ్ కుమార్ అన్నారు భారతీయ జనతా పార్టీ మాజీ మీడియా ప్యానల్ లిస్ట్ దువ్వూరి సుబ్రహ్మణ్యం అభివర్ణించారు. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు మధ్య తరగతి ప్రజలకు, ఉద్యోగులకు ఎంతో ఊరట ఇచ్చే అంశం అని, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ రంగాలకు, ఉత్పత్తి ,ఉపాధి కల్పనకు, విద్యా వైద్య రంగాలకు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం చేసిన కేటాయింపులు వృద్ధి రేటును మరింత పెంచగలరని వారన్నారు. ఎగుమతులు సంబంధించిన ఉత్పత్తులు సుమారు 40 శాతం స్మాల్ అండ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ నుంచే వస్తున్నాయని వాటికి అధిక ప్రాధాన్యత, రాయితీలు ఇవ్వడం వల్ల ఉద్ది రేటు మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామీణ చిన్న పట్టణాలలో పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం ద్వారా గ్రామీణ యువత ఉపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లే అవసరం ఉండదని వారన్నారు.

# ఢిల్లీ బీహార్ రాష్ట్రాల ఎన్నికల బడ్జెట్

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఢిల్లీ త్వరలో జరిగే బీహార్ రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని సిపిఐ నేత తాటిపాక మధు విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆసక్తికర మైన వ్యాఖ్యలు చేశారు.ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారని కనీసం ఉపాధి హామీ చట్టానికి నిధులు సరిగ్గా కేటాయించలేదన్నారు ఈ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరుగుతుందని మధు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కు మొండి చెయ్యి చూపించారని రాజధానికి నిధులు కానీ ప్రత్యేక హోదా ఊసే లేదు వస్తు సేవల పన్ను పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించలేదు దీంతో సామాన్యుడికి పెను భారంగా మారుతుంది మరొకసారి ఈ బడ్జెట్లో కార్పొరేట్ పారిశ్రామికతలకు ఫుల్ మీల్స్ పెట్టారు

# పారిశుధ్య పనుల పరిశీలన..యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ తనిఖీ

## కాకినాడ నగరంలో కమిషనర్ భావన విస్తృత పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ శనివారం తెల్లవారుజాము నుంచి కాకినాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగుతుందనే విషయాన్ని పరిశీలించారు. నగరంలోని రామకృష్ణారావు పేట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ భావన పరిశీలించారు. చెత్త సేకరణ, తరలింపు, వాహనాల పనితీరును గమనించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ను పరిశీలించారు. కెన్నల్స్ కనస్ట్రక్షన్సను పరిశీలించి, నాణ్యతపై ఆరా తీశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మరింత చెరువులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్లైన్ సేవలు....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వి.ఎం.ఆర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా దారుల సేవా కేంద్రం సి యస్ పి రమాప్రభ ఆధ్వర్యంలో రైతులు, ఎస్బిఐ ఖాతాదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యల్ హెచ్ ఓ మేనేజర్ లు సురేష్, ఎలీషా రాయుడు,లుహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఖాతాదారులతో పలు అంశాలపై చర్చించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కస్టమర్లకు సేవలు మరింత సులభతరం చేసే విధంగా అడుగులు వేస్తోందని తెలిపారు. 44 రకాల సేవలను ఆన్లైన్ ద్వారా ప్రతి వినియోగదారుడు ఉపయోగించుకునే విధంగా ఉందని తెలిపారు. రైతుల రుణాలు తో పాటు అన్ని రకాల రుణాలు తదితర లావాదేవీ అంశాలు తెలుసుకొనుటకు 1800 1234 అనే నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఖాతాదారులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, తోట దుర్గారావు,తోట గంగాధర్,బీశెట్టి ప్రసాద్, బుద్ద లోవబాబు,రాయి బాబ్జి,చిలకమర్తి సుబ్రహ్మణ్యం, పలువురు రైతులు యస్ బి ఐ ఖాతాదారులు పాల్గొన్నారు.

# రాజుపాలెం నుండి రామవరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులు పరిశీలించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



కిర్లంపూడి మండలం రాజుపాలెంగామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవే ని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల రాంబాబు, కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్నబాబు, గంధం ఈశ్వరరావు, గోడే దొరబాబు, గొల్లపల్లి సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నారై జాజుల శరభయ్య, గృహప్రవేశ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు.

## ముఖ్య అతిథులుగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్.

ప్రజా భూమి జగ్గంపేట



తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో శనివారం నాడు ఎన్నారై కామరాజుపేట గ్రామస్తులు జాజుల శరభయ్య, నూతన గృహప్రవేశ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, పాల్గొన్నారు. అనంతరం జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ కు,జాజుల శరభయ్య కుటుంబ సభ్యులు సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని తుమ్మలపల్లి రమేష్ కు, అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఉంది కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక నగరం ఏవీ నగరం

## రథసప్తమి వేడుకలు ముస్తాబు

ప్రజా భూమి తుని



ఏడు శనివారాలు,,ఏడు ప్రదక్షణాలతో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం ఏవీ నగరం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి.తలుచుకున్న వెంటనే తలిచిన పనులు నెరవేరుతాయా ఈస్వామి వారిని దర్శించుకునే భక్తులకు.కోన ముఖ ద్వారం తొండంగి మండలం ఏవీ నగరంలో యనమల వంశీకుల చేతుల మీదుగా ఆవిష్కృతమయిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతుంది.ఆలయ ప్రారంభ తొలినాళ్ళలో గొల్లప్రోలు మండలం కేకే మల్లవరం గ్రామ భక్తులు ఆ కలియుగ దైవం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి తలుచుకుని ఏడుగురితో ప్రారంభమైన పాదయాత్ర నేడు నలుదిశలా విస్తరించింది.ఆ ఏడుగురూ తాము కోరుకున్న కోర్కెలు సిద్ధించడంతో వారి ప్రధాయుడు వెంకటేశుని దర్శనం పరమపవిత్రంగా భావించారు.ఎలాంటి ప్రచారం లేకపోయినా మహిమాన్వితుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర విశిష్టత తెలుసుకున్న భక్త జనులు ఏవీనగరం కళ్యాణ్ స్వామిని ఏడు శనివారాల వెంకటేశునిగా కొలుచుకుంటున్నారు. చాలా మంది భక్తులు తమ సొంతూళ్ళ నుంచి ఏవీనగరం చేరుకుంటారు.ఆపదల మొక్కుల వాడినికి ఏడు మార్లు ప్రదక్షిణలు చేసుకుని తమ మనసులోని కోర్కెలను స్మరించుకుని శ్రీ దేవి భూదేవి సమేతుడయిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఈ ఆలయం ఏడుశనివారాల కళ్యాణ వెంకటేశునిగా విరాజిల్లుతున్న ఏడు ప్రదక్షిణాల. భాగ్యం కోసం ఆలయానికి పోటెత్తుతారు.మరో వైపు ఆలయ ప్రతిష్ట ఆరంభంలో ప్రారంభమైన స్వామి వారి దివ్య సన్నిధిలో ప్రతి శనివారం దాతల సహకారంతో నిర్విఘ్నంగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు.తమ కొర్కెలు అనుకున్నవి అనుకున్నట్టుగా జరగడంతో ఈఆలయం దినదినాభివృద్ధితో వెలుగొందుతుంది.వడ్డి కాసుల వానికి భారీగా కానుకలు సమర్పించుని మొక్కులు చెల్లించుకుంటున్నారూ భక్తులు

# ది జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ

## ప్రెసిడెంట్ గా దవులూరి ఈశ్వరరావు నియామీకం

ప్రజాభూమి జగ్గంపేట



ది జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆ సంఘ భవనంలో ఏకగ్రీవంగా జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వారిని పలువురు పూలమాలతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మా అసోసియేషన్ కు ఏ సమస్యలు లేకుండా పనిచేస్తామని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మా అసోసియేషన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వివరాలు వైస్ ప్రెసిడెంట్ గా మందపాటి కృష్ణ వర్మ, సెక్రటరీగా సిగిరెడ్డి రాంబాబు, జాయింట్ సెక్రటరీలుగా సుంకర శ్రీనివాసరావు, కొలుకులూరి వెంకట రమణ రాజు, ట్రెజరర్లు గా మారిశెట్టి గణేష్ రావు, నడింబిల్లి సుబ్బరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గండి సూర్య చక్రధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా భూపతి ఆంజనేయరాజు, పులి వెంకటరాజు, కొల్లి చిన్న, పెండ్యాల సతీష్, నడింబిల్లి శ్రీను, గొల్లపల్లి సత్యనారాయణ, జ్యోతుల వెంకటరమణ, యర్రవరపు గంగాధర్, మరుకుర్తి దుర్గ, పిడిమి శివ, పుర్రె శ్రీనివాస్ నియమించబడ్డారు.

# శ్రీశ్రీ శివకేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టీటీడీ బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ ఇంటి వద్ద ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టీటీడీ బోర్డు నెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలోనిర్వహించిన కోటి పార్దేవ శివలింగాల మహా రుద్రాభిషేకం నిర్వహించి ఏలేరు నది లో నిక్షిప్తం చేసిన ప్రదేశంలో శ్రీశ్రీశ్రీ శివకేశవల ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి ఆ స్వామి వారులను దర్శించుకుని తరిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రాచీన ఇతిహాసాలలో శివుడు కేశవుడు ఒకే స్థలంలో ఉండి భక్తులను ఆశీర్వదిస్తే ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారని ఈ ప్రాంతంలో శివ కేశవులను ప్రతిష్టిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, అడపా భరత్ కుమార్, భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా నిర్మలమ్మ బడ్జెట్ ....!

### కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల.



ప్రజాభూమి ,కాజులూరు.

భారతీయ జనతా పార్టీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చే ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ఉందని కాజులూరు మండలం బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అన్నారు. కెమెరా శనివారం కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా రైతుల కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచడం,వ్యాపారం చేసే ఎస్సీ, ఎస్టీ మహిళలకురెండు కోట్ల వరకు రుణాలు అందించడం, ఆదాయపు పన్ను పరిధిని 12 లక్షల వరకు పెంచడం ,వంటి ఈ నిర్ణయాన్ని చిన్న, మధ్యతరగతి ఉద్యోగస్తులకు ఉపశమనాన్ని కలిగించే అంశం మన్నారు.క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల కోసం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే 36రకాల ఔషధాలపై కష్టం డ్యూటీని పూర్తిగా ఎత్తివేయడం, విద్యా రంగానికి సంబంధించి విద్యార్థుల కోసం50వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం, రానున్న 5 యేండ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచడం,అదేవిధంగా స్థానికంగా 100 విమానాశ్రయాలను ఏర్పాటు చేయడం, కార్మికులకు ప్రత్యేక హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వడం , స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం లాంటి నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్క్ చూపిస్తూ తన తొలి ప్రసంగంలోనే పోలవరం అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని 12 వేల కోట్లు కేటాయించిదని అభివృద్ధి పలాలు దేశ ప్రజలందరికీ అందాలన్నదే అందాల మీద తమ లక్ష్యం అని భారతను గ్లోబల్ ఇన్నోవేషన్ ఫవర్ హౌస్ గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలపడం హర్షణీయమన్నారు ఈసందర్భంగా కేంద్ర బడ్జెట్ ప్రకటన పై కాజులూరు బిజెపి శ్రేణులు ఈసంధర్భంగా హర్షం వ్యక్తంచేశారు.

## ఎస్ఐ మూర్తి మరణం పట్ల మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి.

### ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ.



ప్రజాభూమి,రామచంద్రపురం.

నిరుపేద కుటుంబం నుంచి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగిన ఎస్సై ఏజీఎస్ మూర్తి అకాల మరణం చాలా బాధాకరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎస్సై మూర్తి ఆకస్మిక మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మరణ వార్త తెలిసిన వెంటనే తణుకు చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి, ఎస్ఐ మూర్తి గారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం, తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని కె.గంగవరం కు చెందిన ఆదుర్తి గంగ సత్యనారాయణ మూర్తి చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించారని, ఆయన మరణ వార్త వినగానే మనసు కలసివేసిందని అన్నారు. ఎస్సై మూర్తి కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎస్ఐ మూర్తి కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పంపిణీలో గండేపల్లి మండలం మొదటి స్థానం.



ప్రజా భూమి గండేపల్లి.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో కాకినాడ జిల్లా లో గండేపల్లి మండలం అగ్రస్థానంలో ఉందని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ శనివారం మండలం లో గల అన్ని గ్రామాలలో 153 మంది పెన్షన్ పంపిణీ అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తెల్లవారుజాము గం 5.30 ని లకు ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల సమయానికి 93.04 శాతం అనగా 8365 మందికి గానూ 7783 మందికి పంపిణీ చేశారని అన్నారు. లబ్ధిదారులకు ఇంటి వద్దకు పెల్లి పెన్షన్ అందేలా చర్యలు చేపట్టామన్నారు. గండేపల్లి మండలానికి సుమారు మూడు కోట్ల 55 లక్షల రూపాయల పింఛను సొమ్ము ను పంపిణీ చేసినట్లు తెలిపారు.గండేపల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలిపిన పెన్షన్ పంపిణీ అధికారులను ఎంపీడీఓ అభినందించారు.

## కూటమి ప్రభుత్వంలో4000 పెన్షన్ తీసుకోవడం చాలా ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు కార్యక్రమం ప్రతీనెల ఒకటో తేదీన పంపిణీ చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు ప్రకారం పెన్షన్ పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు మాజీ కౌన్సిలర్ అందుగుల సత్తిబాబు డా.బి.ఎన్.రాజ్.మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది

### ఇది అందరకీ ఆమోదయోగ్యమైన బడ్జెట్.

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం.

ప్రజాభూమి, రామచంద్రాపురం.



కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలాసీతారామన్ మరోసారి తనదైన మార్కు చూపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇది ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగు ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి బ్యాలెన్స్ గ్రాంట్ గా రూ.12,157 వేలకోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే లక్ష్యంగా భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా మార్చే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన 2025-2026 బడ్జెట్లో వృద్ధిని వేగవంతం చేయడం, సమగ్ర అభివృద్ధి, ప్రైవేటు రంగ పెట్టుబడులు, కుటుంబ మనోబావాలను పెంచడం, భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి వ్యయశక్తిని పెంపొందించడం, దేశంలో వెనుకబడిన జిల్లాల్లో ధన్ ధాన్య యోజనతో వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులకు తీపికబురు చెప్పిందని, కిసాన్ క్రెడిట్ కార్డులు రూ. 3 లక్షలనుండి 5 లక్షలవరకు పెంపు, పదికీలక రంగాలపై త్వరిత, సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ఉందని మంత్రి సుభాష్ వివరించారు. ఇన్ కంటాక్సుపై భారీఊరట కలిగిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని,120 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు, 8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు,వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు, దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు,జలజీవన్ మిషన్ కింద రూ.15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించే దిశగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు, బొమ్మల తయారీలో దేశాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేలా ప్రత్యేక కార్యక్రమం తదితర అంశాలుపై ప్రోత్సహం ఇవ్వడం శుభ పరిణామమని మంత్రి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గ గుడిలో వస్తువులు భద్రత పేరుతో దోచుకుంటున్నారు....!

### ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్నరాజుకి ఫిర్యాదు.

### కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి.

### ఒక బ్యాగ్ కి 20 రూపాయలు అనధికార వసూలు రశీదు ఇవ్వరు.

### వసూళ్ళుపై ప్రత్యేకమైన బోర్డులూ లేవు.





ప్రజాభూమి ,రామచంద్రపురం.

విజయవాడ కనకదుర్గమ్మ టెంపుల్ దగ్గరభక్తులకు చెందిన బ్యాగులు ,చెప్పులు, సెల్ ఫోన్ తదితర వస్తువులు భద్రపరచు కౌంటర్లు వద్ద భక్తుల వద్ద పొంతనలేని వసూలు చేయడంపై గమనించిన కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ స్పందించి ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎం రత్న రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్న రాజు స్పందించి శివకృష్ణ ఫిర్యాదును పరిగణంలో తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శివకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షుడు శివకృష్ణ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి విజయవాడ కనకదుర్గమ్మ తల్లి ఆలయానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తూ ఉంటారని అలాంటి భక్తులకు సంబంధించిన వస్తువులు భద్రపరిచే నెపంతో అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు .ఒక్క బ్యాగ్ కి ,5 రూపాయలు చెప్పులకు 2 రూపాయలు తీసుకోవావాల్సిఉండగా ఒక్క బ్యాగ్ కి 20 రూపాయలు,చెప్పులకు 5 రూపాయి వసూలు చేయడం జరుగుతుందన్నారు.వీటికి రశీదులు ఇవ్వడం లేదని , సెల్ ఫోన్ కు మాత్రం 5 రూపాయలు వసూలు చేసి రశీదు ఇస్తున్నారని చెప్పారు.బ్యాగ్,చెప్పులకుమాత్రం నెంబరు వేసి అట్టముక్క లు ఇవ్వటంతో తాను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందని తెలిపారు.దీంతో స్పందించిన శివకృష్ణ ఇక్కడ భక్తుల దగ్గర అక్రమ వసూళ్ళకుపాల్పడు తున్న విషయం ఆలయండి ప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ ఎం.రత్న రాజు దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయమనడంతో వెంటనే శివకృష్ణ లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయగా ఆయన స్పందించి తగిచర్యలు తీసుకుంటానని చెప్పి తాను ఉండగానే వాళ్లని పిలిపించి విచారణ చేసి వాళ్ల మీద ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.ఒక్క బ్యాగుకు భద్రపరచుటకు నిబంధనలు ప్రకారం 5 రూపాయలు వసూలు చేయాలని, అలాగే బోర్డు పెట్టించడం జరుగుతుందని శివకృష్ణకు ఆలయ ఆలయ డిప్యూటీ కమిషనర్ రత్న రాజు హామీ ఇచ్చినట్లు శివకృష్ణ సందర్భంగా పేర్కొన్నారు.అయితే ఇదంతా కేవలం శివకృష్ణ తన పార్టీ పేరు కానీ హెూదా పేరు కానీ చెప్పకుండా ఒక సామాన్య భక్తుడు గానే అక్కడ ఈ రకంగా భక్తుల పాలిట ఒకల్తాతీసుకుని ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి అక్రమ దందాకు అడ్డుకట్ట చేయడంతో స్థానికంగా చూసిన వందలాదిమంది భక్తులు శివకృష్ణను ఈ సందర్భంగా అభినందించడంతో తనకు ఇంతకంటే ఏం కావాలని సంతృప్తిని వ్యక్తం చేశారు.

## విద్యార్థులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం.....!పార్టీ కార్యాలయం వద్ద ఫీజు పోరు పోస్టర్లు విడుదల

### ధ్వజమెత్తిన వైసీపీ కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్.



ప్రజాభూమి,రామచంద్రపురం.

ఎన్నికల్లో మోసపూర్తి హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిందని నియోజకవర్గ వైఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ధ్వజమెత్తారు. పట్టణంలోని గాంధీపేటలో గల పార్టీ కార్యాయలంలో ఈనెల 5 పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమానికి సంబందించి పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తొలుత ఫీజు పోరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే సమయానికి అప్పటివరకు చంద్రబాబు పెట్టిన ఫీజు రియంబర్స్ బకాయిలను అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెల్లించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అధికారం చేపట్టిన చంద్రబాబునాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో అడుకుంటుందని విమర్శించారు. ఫీజు రియంబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయకపోవటంతో ప్రవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల జీవితాలతో అడుకుంటున్నాయన్నారు.విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల నుంచి పంపించి వేస్తున్నారని, తక్షణమే ఈ పరిస్థితిని ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న నాలుగు త్రైమాసిక బకాయిలుగా పెట్టిన ఫీజు రియంబర్స్‌మెంటు, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ. 3900 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువుమధ్యలోనే నిలిపివేయాల్సిన దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణమే తన వైఖరిని మార్చుకుని విద్యార్థులను ఆదుకోవాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 5న ఫీజు పోరులో భాగంగా అమలాపురం కలెక్టరేట్‌కు నియోజకవర్గం నుంచి తరలివెళ్లి వినతి పత్రాన్ని అందించనున్నట్లు సూర్యప్రకాశ్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవానీ, కౌన్సిలర్‌లు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, దుర్గారావు, కో ఆప్షన్ మెంబర్ గుబ్బల గణ, పట్టణ వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు వాసంశెట్టి శ్యాం, పెట్టా శ్రీనివాసరావు, పంపన సుబ్బారావు, సత్తిశంకర్‌రెడ్డి, నియోజకవర్గంలోని కె.గంగవరం, కాజులూరు, రామచంద్రపురం మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్‌లు, మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4 కోట్ల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలంలో సుమారు 4 కోట్ల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. శనివారం మురారి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమము ద్వారా ఒక కోటీ యాభై లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్స్ నిర్మాణం పనులను ఎంపీడీఓ నాతి బుజ్జి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పూర్తి మొత్తంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని,ఆ దిశగా పనులను ముమ్మరం చేసిందని ఎంపీడీవో అన్నారు. పనులన్నీ ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రాచీన సంస్కృతులను కాపాడు కోవాలి- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - బల్లల పండుగకు హాజరు

ప్రజా భూమిరాజమహేంద్రవరం :



మన ప్రాచీన సంస్కృతులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. కోటిలింగాల పేటలో శివరామ రజక సంక్షేమ అభివృద్ధి సంఘం జరిగిన బల్లల పండుగ వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై గంగమ్మ తల్లి ప్రతిమకు పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రజకులు తమకు అన్నం పెట్టే ఆ బండకు జనవరి నెలలో 15 రోజుల పాటు పూజలు చేస్తారని, దీనినే బల్లల పండగ అని అంటారన్నారు. ఈ పండగ జరిగే రోజుల్లో రజకులు ఏ ఇతర పనులు చేయరని, అయితే ప్రస్తుత జీవన విధానంలో ఎన్నో వైవిధ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ఎవరికివారు తమ జీవనోపాధి కోసం ఉద్యోగ వ్యాపార రీత్యా ఆయా ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తుంటే మరి కొందరు అనాదిగా వస్తున్న కులవృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. అయితే కుల వృత్తుల మీద గౌరవం ఉన్న కొందరు ఇప్పటికీ వారి కులాలకు చెందిన సాంప్ర దాయ పండుగలను నిర్వహిస్తూ తమ భవిష్యత్ తరాలకు తమ పూర్వీకుల విశిష్టతలు, వృత్తులు తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నారని, ఈ క్రమంలోనే రజకులు బల్లల పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రాచీన కాలంలో రజకుల కులవృత్తి బట్టలు ఉతకడం, నదులు, చెరువులు, కాలువలు వద్ద పెద్ద పెద్ద బండలు ఏర్పాటు చేసి వాటిపై బట్టలు ఉతికేవారని, అయితే తమకు అన్నం పెట్టే ఆ బండకు ఏడాదికి ఒకసారి జనవరి నెలలో 15 రోజుల పాటు పూజలు చేస్తారని, దీనినే బల్లల పండుగ అంటారని పేర్కొన్నారు. పండుగ జరిగే 15 రోజుల్లో ఒక ఆదివారాన్ని ఎంచుకొని అక్కడ బట్టలు ఉతికే బల్లలు పెట్టీ గంగమ్మ తల్లికి పూజలు చేస్తారని, ఎందుకంటే నీళ్లలో ఉన్న బండ వద్ద బట్టలు ఉతికే సమయంలో ఎటువంటి విషపురుగులు, పాములు, ఇతరత్రా కీటకాల నుంచి తమకు హాని కలగకుండా కాపాడిన గంగమ్మకు మొక్కులు తీర్చుకుం టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం టౌన్ ప్రెసిడెంట్ బొమ్మదేవర శ్రీనివాస్, ప్రెసిడెంట్ బట్నవిల్లి సత్తిబాబు, మల్లెల శ్రీనివాస్, నందమూరి శివ, ఉల్లూరి వెంకటేశ్వర్లు, గోకేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు మన కడపలో ఈ సంవత్సరం జరపాలని నిర్ణయించడం సంతోషదాయకం

## కడప టిడిపి అధికార ప్రతినిధి డా.జీలాన్ బాషా



**ప్రజా భూమి, కడప సిటీ :**

కడప టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ జీలాన్ బాషా శనివారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ,జిల్లాఅధ్యక్షులు పోలిట్బ్యూరో సభ్యులు శ్రీనివా సుల రెడ్డి సారథ్యంలో కడప జి ల్లాలో తెలుగుదేశం పార్టీ కూట మికు ప్రజలు భారీ గెలుపును ప్రసాదించారు అన్నారు.అందు కుబహుమానంగారాయలసీమ ప్రజలందరూ కలిసి ప్రపంచ తెలుగు జాతి తిలకించే విధ ముగా మహానాడు సభలు,సం బరాలు మన జిల్లాలో జరిపిం చడం అభినందనీయం.కడప జిల్లా కవులకు,కళాకారులకు పుట్టినిల్లు, కడప రుచులు,అభి రుచులు అమోఘం,మతసామ రస్యానికి ప్రతీక మన కడప, ఆ విశిష్టతలు చాటిచెప్పేవిధంగా,అట్టహాసంగా సంబరాలు, అం బరాన్ని తాకేలా శ్రీనివాసుల రెడ్డి నాయకత్వంలో జరుగుతా యని మనసారా కోరుకుంటు న్నాను. ఆంధ్ర రాష్ట్రాన్ని అభి వృద్ధి దిశగా తీసుకెళ్ళే గొప్ప తీ ర్మానాలు ఈ మహానాడులో చరిత్రసృష్టించాలనిఆశిస్తున్నాను అని డాక్టర్ జిలాన్ బాషా అన్నారు.

# విద్యుత్ శాఖ పులివెందుల రూరల్ ఏఈ గా రమేష్

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల విద్యుత్ శాఖలో రూరల్ ఏ.ఈ గా కంపరాజు రమేష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. పులివెందుల అర్బన్ లో విద్యుత్ శాఖ జేఈగా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ పదోన్నతి పై రూరల్ ఏఈ గా బాధ్యతల స్వీకరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యలు పరిష్కా రం చేస్తానని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. ఏఈగా పదోన్నతి పొందిన రమేష్ ను విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు పలువురు అభినందించారు.

# ఎన్డీఏ కూటమితో ఏపికి బంగారు భవిష్యత్

## - కేంద్ర బడ్జెట్..సామాన్యుల బడ్జెట్- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

**ప్రజాభూమి, వేంపల్లె**



ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ దాగివుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్ ద్వారా రైతులకు ప్రత్యేక రుణాలతో పాటు స్వల్పకాలిక రుణాలు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచడం హర్షణీయమన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి రూ. 5 లక్షల వరకు పెంచడం, అలాగే రూ. 12 లక్షల వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే నాలుగేళ్ల కాలంలో ఏపికి బడ్జెట్ నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ తరహా అందరికీ మేలు కలిగేలా బడ్జెట్ రూపొందించినట్లు తెలిపారు.

# వైయస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైవి సుబ్బారెడ్డి



**ప్రజాభూమి, పులివెందుల**

ఇటీవల కాలంలో హైదరాబాదులో అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందిన వైఎస్ అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను, వైయస్ ప్రకాష్ రెడ్డి, వైయస్ మదన్మోహన్ రెడ్డిలను మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి శనివారం పులివెందుల పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో విజేతలకు విరాళం

## - పాఠశాల అభివృద్ధికి, క్రీడా అభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజాభూమి, వేంపల్లె**



స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచే వారి కోసం, ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, టిడిపి యువనేత సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి నగదు విరాళం ప్రకటించారు. శనివారం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శివమునెమ్మకు, రూ.10 వేలు నగదును అందజేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు, రజనీకాంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి, క్రీడా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే విరాళం అందజేసిన ఆయనను హెచ్ఎం అభినందించారు. ఈనెల 3న జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, బాబు, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయచంద్రా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**ప్రజాభూమి, వేంపల్లె**



తెలుగు దేశం పార్టీ నాయకులు సింగారెడ్డి జయచంద్రా రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం వేంపల్లి లో ఆయన స్వగృహం వద్ద కేక్ కట్ చేసి వేంపల్లి మండల టిడిపి నాయకులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జివి రమణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్వి రమేష్, పూలబక్షు, కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భాస్కర్ రెడ్డి, సతీష్, చైతన్య, వెంకటేష్, సాయికృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి, మహేంద్ర, లక్ష్మణ్, ప్రకాష్ పాల్గొన్నారు.

# మాజీఎమ్మెల్యే రాచమల్లు మాతృమూర్తి అంతిమయాత్ర

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాతృమూర్తి రాచమల్లు ముని రత్నమ్మ (82)కు శనివారం కుటుంబ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న వైసీపీ శ్రేణులు నివాళి అర్పించి, అశ్రు నయనాలతో అంతిమ యాత్ర నిర్వహించారు. స్థానిక దొరసాని పల్లెలోని రాచమల్లు నివాసం నుంచి హిందూ సాంప్రదాయ పద్ధతిలో కుటుంబ సభ్యులు, అభిమానులు, బంధువుల నడుమ తల్లికి అంతిమ సంస్కారం నిర్వహించారు. పలువురు రాచమల్లు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చివరి చూపు కోసం రాచమల్లు బంధువులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గురువారం ఉదయం హైదరాబాద్ లో ఆసుపత్రికి వెళుతుండగా మార్గమధ్యంలో మునిరత్నమ్మ కన్ను మూసారు. ముని రత్నమ్మ మృతితో రాచమల్లు ఇంట విషాదం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వై. వి. సుబ్బారెడ్డి ని కలిసిన ఆర్ సి డి ఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందులలో పార్లమెంటు సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి కలిసి ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న రెడ్ల పై దాడులు , రెడ్లకు జరుగుతున్న అన్యాయాలను ఆర్థికంగా ఇబ్బందులను,విద్యా ఉద్యోగ అవకాశా ల గురించి రెడ్లకు సహాయము జరిగేటట్లు చూడా లని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్లమెంటు సభ్యుడు తిరుమల తిరుపతి దేవస్థానం మాజి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని శనివారం పులివెందు లలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సమస్యల గురించి వివరిస్తూ రెడ్ల పై పెడుతున్న తప్పుడు కేసుల గురించి రెడ్లు వైయస్సార్సీపి పార్టీకి చేస్తున్న సేవలు గురించి , పేదల రెడ్ల స్థితిగతుల గురించి క్షుణ్ణంగా వై వి సుబ్బారెడ్డి కి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమం త్రి గా చేసుకుంటామని వై వి సుబ్బారెడ్డి కి తెలపడం జరిగింది అన్నారు. వై వి సుబ్బారెడ్డి మన రెడ్లకు సపోర్ట్ గా ఉంటానని చెప్పడం జరిగింది అలాగే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరగడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా నందమూరి కాలమానిని ఆవిష్కరణ

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



తెలుగు చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ఉమ్మడి తెలుగురాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అందమైన చిత్రాలతో ముద్రించిన నందమూరి చిత్రశాల ‍౦ 2025 కాలమానిని శనివారం శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి చేతుల మీదుగా కామనూరు గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రనాయకులు నంద్యాల కొండారెడ్డి, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ, కడప పార్లమెంటరీ కార్యదర్శి సి.సిద్ధయ్య, నందమూరి యువ సేవాసమితి కార్యదర్శులు డాక్టర్ మచ్చా నాగభూషణం (అఖండ), జి.ఎస్.చాంద్ బాష, తాటి సుధాకర యాదవ్, సుద్దల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# రామేశ్వరంలో పారాయణ మహోత్సవాలు

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో శనివారం కర్నూలు కు చెందిన మాతా సత్సంగ్ ప్రొఫెసర్ శ్రీదేవీ ఆధ్వర్యంలో లలితా సహస్రనామ పారాయణం, సౌందర్య లహరి పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కార్యక్రమంలో భాగస్వాములై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వాహనదారులు లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలి



**ప్రజాభూమి,పులివెందుల**

వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని అర్బన్ ఎస్ఐ నారాయణ అన్నారు. శనివారం పట్టణంలో వాహనాలను తనిఖీ నిర్వహించి, లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్ బాలురులకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వకూడదు అన్నారు. 6000 రూపాయలు జరిమానా వేసేట్లు ఆయన తెలిపారు.

# చాలా అద్భుతంగా వున్న బడ్జెట్

## బిజేపి కడప జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 ‍౦ 26 సంవత్సర బడ్జెట్ వికసిత భారత్ లక్ష్యంగా చాలా అద్భుతంగా ఉందని బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా ఐదు అంశాల పైన దృష్టి పెట్టి భారత వికాసాన్ని వేగవంతం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారప. 1) వృద్ధిని వేగవంతం చేయడం 2) సమగ్ర అభివృద్ధి 3) ప్రైవేట్ రంగ పెట్టుబడులు 4) కుటుంబ మనోభావాలను పెంచడం 5) భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి వ్యయ శక్తిని పెంపొందించడం అని వివరించారు. అంతేకాకుండా రైతు సోదరులకు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని పెంచడం ద్వారా రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# క్రిమిసంహారిక దుకాణాల్లో మందులు, ఎరువుల సేకరణ నాణ్యత తనిఖీ కోసం ప్రయోగశాలకు తరలింపు

**ప్రజాభూమి ముద్దనూరు**



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రిమిసంహారిక మందులు ఎరువులు శాంపిల్స్ తీసుకొని వాటిని నాణ్యతను పరిశీలిం చేందుకు ల్యాబ్ పంపిస్తున్నట్లు ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. అలాగే ఎరువుల రిజిస్టర్లు ను పరిశీలించి,లైసెన్సు లను తనిఖీ చేసి,స్టాక్ నిల్వలను పరిశీలించారు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఆయా ఎరువులను నెల వారిగా ఇచ్చిన లక్ష్యాల మేరకు ఎరువుల నమూనాలు సేకరించి ఫలితాల పరిశీలన కొరకు ప్రయోగ శాలకు పంపినట్లు తెలిపారు. ఎరువుల దుకాణాల డీలర్లు వ్యవసాయ శాఖ అనుమతి పొందిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలి అని తెలిపారు. పారం ఓ లు అనుమతి పొందిన వాటిని మాత్రం రైతులకు అమ్మాలని తెలిపారు. ఎరువుల దుకాణంలో లైసెన్స్ పరిశీలించాలి అన్నారు.స్టాక్ బోర్డ్,ధరల పట్టిక, మొదలగు వాటిని కనపడేలా దుకాణం ఎదురుగాఉంచాలి అని అన్నారు.అమ్మిన ప్రతి వాటికి,ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి అని తెలిపారు. ప్రయోగ శాలలో వాటిని పరిక్షాపలితాల అనంతరం ఏవైనా ప్రభుత్వం ఇచ్చిన నాణ్యత ప్రమాణాలు లేకుండా ఉండి ఉంటే అటువంటి వాటికి అమ్మకాల నిలుపుదల చేసి అమ్ముటకు వీలు లేకుండా చేస్తామన్నారు.డీలర్లు ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం,నియమ నిబంధనలు అనుసరించి,వ్యాపార లావాదేవీలు కొనసాగించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా డీలర్లు పాల్గొన్నారు.

# పశు సంక్షేమ పక్షోత్సవాలువిద్యార్థులకు వ్యాసరసను పోటీలు



**ప్రజాభూమి ముద్దనూరు**

స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో శనివారం పశు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా పశు వైద్య అధికారులు శ్రీనివాస, మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం అనే టాపిక్ పై పశు వైద్య అధికారులు ఉపాధ్యాయులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీరిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులతో బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు బాలికల పాఠశాల ఉపాధ్యాయులు డి. జయకర్, రామకృష్ణయ్య, నారాయణ, కృష్ణయ్య లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి కడప లో ఘన స్వాగతం



**ప్రజాభూమి, కడప సిటీ:**

శనివారం నాడు అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసాపెన్షన్ల పంపిణీ, పలు కార్యక్రమాలలోపాల్గొనేందుకుగన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.22 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ %శీ%ద్రబాబునాయుడుకు అధికా రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.కడప వి మానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎ స్పీ ఈజీ అశోక్ కుమార్,ప్రొదు టూరు ఎమ్మెల్యే ఎన్.వరదరా జుల రెడ్డి,ఇంఛార్జి కడప అర్డీఓ సాయిశ్రీ,కడప డిఎస్పీ వెంకటే శ్వర్లు,టిడిపి జిల్లా అధ్యక్షు లు శ్రీనివాస రెడ్డి,మాజీ ఎమ్మె ల్సీ బచ్చల పుల్లయ్య, నేతలు గోవర్ధన్ రెడ్డి,హరి ప్రసాద్,ఎన్రాఘవరెడ్డి,ఆసం రఘురామి రెడ్డి,ఇతర అధికారులు తదిత రులు పుష్పగుచ్ఛాలు అందజె సి ఘన స్వాగతం పలికారు.రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరి%శీ% చినారు.అన్నమయ్య జిల్లా లో ని సంబేపల్లికి మధ్యాహ్నం12.30 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు అని డి ఐ పీఆర్వో కడప వారు తెలియ పరిచారు.



ప్రజాభూమి



## డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన "అనంత" జిల్లా ఎస్పీ

ప్రజాభూమి, అనంతపురము



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) డిజిపిని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళగిరి రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డిజిపిని ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతన డీజిపికి శుభాకాంక్షలు తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్

ప్రజా భూమి, లేపాక్షి:



శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని వీరభద్రాలయ ధర్మకర్తల మండల చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ పిలుపునిచ్చారు. శనివారం ఆలయంలో ఈ ఓ నరసింహమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులతో చైర్మన్ రమానందన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత ఏడాది శివరాత్రి బ్రహ్మోత్స వాలను కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. దీంతోపాటు పర్యాటకుల సంఖ్య కూడా పెరిగిందన్నారు. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలను తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా నిర్వహిద్దామని తీర్మానం చేశారు. పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమిటీ సభ్యులకు సూచించారు. శివరాత్రి ఉత్సవాల సమయంలో ఎండలు మండిపోయే అవకాశం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగానే తాగునీటి సరఫరా, భోజన సదుపాయాలను కూడా పర్యాటకులకు కల్పిద్దామని రమానందన్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఏడాది కూడా శివరాత్రి ఉత్సవాల లో పర్యాటకుల సంఖ్యను మరింత పెంచేందుకు తగిన చర్యలు తీసుకుందామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్, కమిటీ సభ్యులు గోపి, నాగరాజు, నరసింహమూర్తి, ఆదినారాయణ, చోళ సముద్రం ఉపసర్పంచ్ చంద్ర, రమానందన్ మిత్ర మండలి సభ్యులు అనిల్ కుమార్, గంగరాజు, తలారి రామకృష్ణ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే

ప్రజాభూమి, లేపాక్షి

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మూడవ తేదీ సోమవారం ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, లేపాక్షి మండలం నుండి పెనుగొండ ఆర్డిఓ కార్యాలయానికి, పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయానికి సమస్యలపై పలువురు వెళ్లడం జరుగుతుందన్నారు. వ్యయప్రయాసలకోర్చి ఎవరు పెనుగొండ ,పుట్టపర్తి వెళ్ల వద్దన్నారు. సమస్యలకు సంబంధించిన అర్జీలను స్థానిక రెవిన్యూ కార్యాలయంలో అందజేస్తే సమస్యల పరిష్కారం ఇక్కడే చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ప్రజల కు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## కోడి రంగనాథ స్వామి ఆలయ గోపుర అభివృద్ధికి 25 వేలు చైర్మన్ ఆర్థిక సహకారం



ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని సిరివరం గ్రామంలో వెలసిన కోడి రంగనాథ స్వామి ఆలయ గోపుర అభివృద్ధికి లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ కమిటీ సభ్యులకు 25 వేల రూపాయలను అందజేశారు. కోడి రంగనాథ స్వామి ఆలయం సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలో వారి కుటుంబ సభ్యులు పునర్నిర్మించారు. ఆలయ పునర్నిర్మాణం నుండి ప్రతిరోజు ఆలయంలో విశేష పూజలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి మాసంలో ప్రతి ఏటా కోడి రంగనాథ స్వామి బ్రహ్మరథోత్సవం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆలయ గోపురానికి రంగులు వేసేందుకు కమిటీ సభ్యులు నిశ్చయించారు. విషయాన్ని లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఆయన వెంటనే గోపురానికి రంగులు వేసేందుకు అవసరమైన 25 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సజ్జగంటప్ప, నరసే గౌడ్, హనుమంతు, రామచంద్రప్పలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి టిడిపి నేతలు విరాళం

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో కర్ణాటక సరిహద్దులో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు విరాళాలు అందజేశారు. నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణపు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు దాతలు విరాళాలను కమిటీ సభ్యులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సదాశివరెడ్డి 22, 116 రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా కంచి సముద్రం గ్రామానికి చెందిన బండ్లపల్లి రామకృష్ణ 20,116 రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని వారు కమిటీ సభ్యులకు సూచించారు . అవసరమైతే మరి కొంత నిధులను కూడా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు దాతలు తెలిపారు.



## సాంప్రదాయ దుస్తులతోనే ఆలయ ప్రవేశం చేద్దాం

- ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ రమానందన్ సూచన

ప్రజా భూమి, లేపాక్షి:



ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయం లోకి సాంప్రదాయ దుస్తులతోనే ప్రవేశం చేద్దామని ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ పర్యాటకులు ,భక్తులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలోకి ప్రవేశించే దుస్తులకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు లోబడి దేవాలయాల నిర్మాణం జరిగిందన్నారు. పలు దేవాలయాల్లో ఇప్పటికే సాంప్రదాయ దుస్తులతోనే ప్రవేశం జరుగుతోందన్నారు. ఆలయానికి మానసిక ప్రశాంతతకు, భక్తి కోసం అందరూ వస్తున్నారన్నారు. అలాంటి సమయంలో ఆలయానికి వచ్చే పర్యాటకులు దుస్తులను కూడా సాంప్రదాయ పద్ధతిలో ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన భారతీయ సాంప్రదాయాన్ని మనమే గౌరవిద్దామని, దుస్తుల ధారణ విషయంలో విదేశీయులు కూడా మన పద్ధతి అవలంబిస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తితో పాటు కమిటీ సభ్యులు ,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో ఏపీకి పెద్ద పీట పట్ల టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట హర్షం

ప్రజాభూమి, హిందూపురం



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప వర్షం వ్యక్తం చేశాడు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టగా అందులో ఆంధ్రప్రదేశ్ కు పెద్ద పీట వేయడం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు, విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి, విశాఖ పోర్టుకు, రహదారులు, వంతెనల నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మన రాష్ట్రానికి ఇది ఎంతో శుభ పరిణామం అన్నారు. పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటు గా రూ. 12,157 కోట్లు, విశాఖ స్టీల్ కు రూ. 3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ. 730 కోట్లు కేంద్ర బడ్జెట్లో ప్రతిపాదించడం ఎంతో గొప్ప విషయమని కొల్లకుంట అంజనప్ప పేర్కొన్నారు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, జీ రో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు రూ. 186 కోట్ల నిధులను కేటాయించడం విశేషం అన్నారు. అదేవిధంగా ఏపీలో రహదారులు వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఇరిగేషన్ శాఖకు లైవ్లీహుడ్ ఇంప్రూవ్మెంట్ కొరకు రూ. 242.50 కోట్ల నిధులను ఏపీకి కేటాయించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కోల్లకుంట అంజినప్ప ధన్యవాదములు తెలిపారు.

## నారాయణ కళాశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

-కళ్ళకు గంతలు కట్టుకుని ఎం.ఎస్.ఎఫ్ నాయకుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వేధింపుల కారణంగా ఆత్మహత్యకు కారణమైన అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎం. ఎస్.ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. నారాయణ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ, అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి చరణ్ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి చనిపోయి వారం రోజులు కావస్తున్నా అధికారులు యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైనగ చర్యగా పేర్కొన్నారు. తక్షణమే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు కళాశాల గుర్తింపును రద్దు చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షం దశల వారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఆ కుటుంబానికి సామాజిక ,ఆర్థిక రంగాల్లో అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మధు, లోకేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రజకుల కులదేవుడు మడివాల మాచయ్యకు ఘన నివాళి

ప్రజాభూమి, అనంతపురము



రజకుల కులదేవుడు మడివాల మాచయ్యకు రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. శనివారం దివంగత మడివాల మాచయ్య జయంతిని పురస్కరించుకొని స్థానిక చాకలి ఐలమ్మ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి నగర రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు భూషణ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథిగా సి. లింగమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా మాచయ్య జయంతిని ఘనంగా నిర్వహించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారని పేర్కొన్నారు. కర్ణాటక సీఎంకు మా అందరి తరపున ధన్యవాదాలు అని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మడవాల మాచయ్య ప్రతి ఊరిలో , మండలం, పట్టణాల్లో ఆయన జయంతి వర్ధంతి ఘనంగా నిర్వహించుకొని ఆయనకు ఒక దేవునిగా పూజలు చేస్తూ రజకుల కులదేవునిగా పూజిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి. హరికృష్ణ, బికెఎస్ మాజీ ఉప సర్పంచ్ లలిత, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప, సిపిఐ శాఖ కార్యదర్శి యు. సి. నాగరాజు, నగర కార్యదర్శి వీరాంజి, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా నాయకులు శ్రీనివాసులు, జయప్ప, ఓబులేసు, వీర నారాయణప్ప, డీజిల్ పంపు మెకానిక్ శంకర, హరి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ విద్య

-విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకెళ్లాలి

-ఎన్.ఎస్ పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ విద్యను అందజేయడం జరుగుతోందని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశులు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో అమలవుతున్న సౌకర్యాలు, అందిస్తున్న విద్య తదితర అంశాలపై వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. డిగ్రీలో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్ట్ పై అవగాహన, కళాశాలలోని సదుపాయాలు, వసతులను ప్రత్యక్షంగా ఇంటర్ విద్యార్థులు వీక్షించడానికి ఉన్నత విద్యా విభాగం కమిషనరేట్ ఆదేశాల మేరకు కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. డిగ్రీలో చేరబోయే ద్వితీయ సంవత్సర ఇంటర్ విద్యార్థులు కళాశాలలోని ల్యాబ్ లు, గ్రంథాలయం, క్రీడల విభాగం, లాంగ్వేజ్ ల్యాబ్, జెకెసి సెల్, యన్ సి సి, ఎన్ఎస్-ఎస్ విభాగాల తో పాటు అన్ని విభాగాలను సందర్శించే ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల, చిలమత్తూరు లేపాక్షి ప్రాంతాలలో నెలకున్న జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అభినంద నీయమన్నారు. కళాశాలను సందర్శించిన ఇంటర్ విద్యార్థులతో డిగ్రీ కళాశాల విద్యార్థులే సంభాషిస్తూ కళాశాల వసతులపై డెమో నిర్వహించారు. ఎటువంటి ఫీజులు లేకుండా నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్న తమ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ప్రిన్సిపల్ సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యాధునిక వసతులతో కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న అధ్యాపకులకు జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అభినందనలు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు ఇన్చార్జ్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. విద్యార్థులందరికీ పండుగ వాతావరణం లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించి భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి కళాశాల అధ్యాపకులు రాఘవేంద్ర, చిలమత్తూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు నాగజ్యోతి మెహర్ తాజ్, డిగ్రీ కళాశాల ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు ఎల్ ఆర్ రమేష్, రవి నాయక్, పార్వతి, సుమంగళి, ప్రకాష్ రావ్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు, యన్ సి సి ఆఫీసర్ సరస్వతి, ఎన్ఎస్ఎస్ పి ఓ రంగనాయకులు, ఎన్.సి.సి. కేడేట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు పరిమళించనున్న నాలుగున్నర దశాబ్దాల తీపి జ్ఞాపకాలు

- యాడికి జిల్లా పరిషత్ హైస్కూల్లో 1981-82 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం

ప్రజాభూమి, అనంతపురము



అది జిల్లాలోని యాడికి మండల కేంద్రంనందున్న జిల్లా పరిషత్ హైస్కూలు. ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన విద్యాలయం. వివిధ రంగాల్లో పలు హోదాల్లో ఇక్కడ విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు సమాజానికి సేవలు అందిస్తూ రాణిస్తుండడం విశేషం. జర్నలిస్టులు మొదలు విదేశాల్లో ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో 1981-82 బ్యాచ్ టెన్త్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించనున్నారు. సుమారు 45 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉద్విగ్న భరిత వాతావరణంలో కలుసుకోబోతున్నారు. నాలుగున్నర దశాబ్దాల నాటి మధుర జ్ఞాపకాల పరిమళాలను మరోసారి ఆస్వాదించబోతున్నారు. "రాలేని వారు కొందరైతే, ఈ లోకంలో లేనివారు మరికొందరు.. ఎంతోకాలంగా కలుసుకోవాలని చేసిన ప్రయత్నాలతో దేశ విదేశాల్లో ఉన్నటువంటి పూర్వ విద్యార్థుల ఆత్రుతతో తరలివస్తున్న అపూర్వ సమ్మేళనం ఇది" అని నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ఆనంద్, మోహన్, గంగరాజు, ఓఆర్. చంద్రమోహన్, భోగేశ్వర్ రెడ్డి, శశిధర్, శ్రీధర్, మద్దాల భాస్కర్, సంజీవరెడ్డి, వాసు, వనజ, స్వర్ణ మంజుల, నారమ్మ తదితరులు తెలియజేశారు. ఈ అపూర్వ ఘట్టంలో 1981-82వ బ్యాచ్ విద్యార్థులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్మృతుల్ని నెమరు వేసుకోవడానికి, విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సేవల్ని గుర్తు చేసుకోవడానికి, అందుబాటులో ఉన్న వారిని ఉపాధ్యాయులను గౌరవించుకోవడానికి ఈ అపూర్వ సమ్మేళనం అద్భుత వేదిక కానుందని వారు అభిప్రాపడ్డారు. ఎంత బిజీగా ఉన్నా 1981-82వ బ్యాచ్ విద్యార్థులందరూ ఫిబ్రవరి 2వ తేదీన జరగబోయే అపూర్వ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ తాము చిన్నప్పుడు చదివిన పాఠశాలను చూడాలని, తోటి విద్యార్థులను కలుసుకోవాలని పూర్వ విద్యార్థులు ఆసక్తితో ఉన్నట్లు తెలిపారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677